వర్ధమాన మహావీరుఁడు

(పద్య గద్య కావ్యము)

శ్రోతవ్య స్సౌగతోధర్మః కర్తవ్యః పునరార్హతః
వైదికో వ్యవహర్తవ్యో ధ్యాతవ్యః పరమః స్వరాట్

వినదగును బుద్ధధర్మము
సెనయగు జిన ధర్మమాచరింపఁగ వలయున్
వినుపవలె వేద ధర్మము
ననయము ధ్యానింపవలయు నఖిలేశ్వరునిన్

[అని పెద్దల సూక్తి]

చర్ల గణపతిశాస్త్రి

ప్రతులు 500

1988

లలితా ఆర్టు ప్రెస్

విశాఖపట్నం- 1.

ప్రతులకు

చర్ల గణపతిశాస్త్రి

కిర్లంపూడి లేఔటు

విశాఖపట్నం - 3

వర్ధమాన మహావీరుడు

విషయసూచిక

తీర్థంకరులు—జైనములు

ఋషభుని చరిత్రము

	1వ ఆశ్వాసము	పుట
1	బాల్యము	1
2	అహింస – ఆహారము	2
3	అరిషడ్వర్గజయము	2
4	హింస–భీరులకృత్యము	3
5	సౌందర్యోపాసన	3
6	అమాయక భావము	4
7	ఆచరణ	4
8	వర్ధమానుని అభయత్వము	5
9	సకలజీవ కారుణ్యము	6
10	మౌనసందేశము	7
11	విద్వాంసుని ప్రశ్నలకు సమాధానము	8
12	పరిస్థితులమార్పు	9
13	వివాహప్రసంగము	9
14	తల్లిమాటకాదనలేక వివాహమున కంగీకరించుట	10
	2 వ ఆశ్వాసము	
15	వర్ధమానుని వివాహము	12
16	వధూవరులం జూచు పురసుందరుల విలాసచేష్టలు	19
	3 వ ఆశ్వాసము	
17	యశోదా వర్ధమానుల విహారములు	24
18	వసంత ఋతువర్ణనము	29 32

4 వ ఆశ్వాసము

19	తత్త్వపరిశీలన	33 అంకెకు బదులు 49 పడినది
20	వైరాగ్యోదయము	49
21	జీవికి జీవికన్నమా?	50
22	జీవహింస తప్పదా	52
23	తప్పనిహింస అహింసన	53
24	తిండిలోనేకాక బట్టలోను శుచిలోను అహింసయె	53
25	అతివృష్టికి అనావృష్టికి పరిహారము	54
26	పాలు పండ్లు	54
27	వంట అనవసరమె	54
28	చేసినవి అనుభవింపక తప్పదు	55
29	విద్యలు కూటికా	56
30	మానవుడు తిండికై తంటాలు పడరాదు	57

అయిదవ ఆశ్వాసము

13	వర్ధమానుని గృహత్యాగము	58
32	వర్ధమానుని సహన పరీక్ష	61
33	దిగంబరమా– శ్వేతాంబరమా	64
34	గొల్లవాడువర్ధమానుని చెవిలో సీలకొట్టుట	64
35	మౌనకవిత	65

ఆరవ అశ్వాసము

36	ఉపద్రవ సహనము – ప్రచారము	66
37	దేవుని అస్త్విత్వము	68
38	సర్వమత సిద్ధాంతము	69
39	శిష్యులకు ఉపదేశము	70
40	శిష్యులదీక్ష– వర్ధమానుని నిర్వాణము	73
41	సత్యాహింసల అచరణ	73
42	సిద్ధాంతాచరణ	74

తీర్థంకరులు - (జైనములు)

ఋషభుఁడు మొదటి తీర్థంకరుఁడు. ఋషభుని చరిత్రము భాగవతములోఁ గూడఁగలదు. అతఁడు భరతాదులగు తన కుమారులకు రాజ్యభారమప్పగించి తన ఆత్మను పరమాత్మతోఁ గలిపి సారథిలేని రథము వలెఁ బోవుచుండెను. దండముచేఁ దిప్పఁబడిన కుమ్మరివాని సారె ఆ దండమును తీసివేసినను త్రిప్పఁబడిన వేగముచే వేగము ఉన్నంత వరకు తిరుగునట్లు జీవాత్మ పోయినను శరీరము పూర్వపు వేగమునుబట్టి తిరుగుచు సరిగా నడపు జీవాత్మ లేకపోవుటచే సారథిలేని బండివలె సరియైనదారి వెంబడిపోక ప్రక్కకు గోతులలో బడుచు లేచుచుండెను. అతఁడు పరమ హంసలకు మార్గదర్శకుఁడయ్యెను. పూర్వపు అలవాటు ప్రకారము చేయిచాచి ఎవరైనఁ బెట్టిన అన్నమును కొంటెవారు పెట్టిన బెడ్డలు రాళ్ళుకూడ తినుచు మార్గమునఁబడి పరుండుచు మల మూత్రములు మార్గముననే విడచుచు అతఁడు యోగి కావున ఆ మల మూత్రములు కొన్ని మైళ్ళ దూరము సువాసనలు వెదఁజల్లుచుండ స్మృతి లేనివాడయి ఒకసారి కాలుచున్న అడవి లోనికిపోయి దహింపఁబడెను. ఇట్లు మొదట ఆత్మ పరమాత్మతోఁ గలియఁగా పిదప దేహ మందలి పంచ భూతములు కాలి తమతమ మూల భూతములలో లీనమైపోయెను. ఇది భాగవతములోని కథ.

ఇతనిని జైనులు ఇరువది నల్గురు తీర్థంకరులలో మొదటి తీర్థంకరునిగాఁ జెప్పెదరు. ఋషభునికి భరతుఁడు బాహుబలి మొదలగు కుమారులు గలరు. ఇతఁడు రాజ్యమేలుచు అసి (కత్తి) మసి (సిరా) కృషి (సేద్యము) విద్య (జ్ఞానము) వాణిజ్యము (వర్తకము) శిల్పము అను వానిలో ప్రజలకు శిక్షణ ఇప్పించెను. అసి ద్వారా క్షత్రియత్వము, మసి (సిరా) ద్వారా విద్యలు బ్రహ్మజ్ఞానాదులు బ్రాహ్మణత్వమును, వాణిజ్యము ద్వారా వైశ్యత్వమును, కృషి శిల్పములద్వారా శూద్రత్వమును ఏర్పఱచెను. ఋషభుని కొడుకులలో భరతుఁడు రాజ్యమేలి పిదప రాజ్యమును వీడి వనమున తల్లిలేని లేడిపిల్లను పెంచి వాని వ్యామోహమున లేడియై పుట్టి రాలిపడిన ఆకులనే తినుచు చనిపోయి పిదప బ్రాహ్మణుని కుమారుడై జడునివలె మూగవానివలె చెవిటివానివలె ఉండెను. ఇతనిని నరబలిగా ఇవ్వబోయినను అట్టులనెయుండి కాళికాదేవిచే వదలిపెట్టఁబడెను. పిదప నృగ మహారాజు పల్లకిపయిఁ బోవుచుండ పల్లకిమోయు బోయలలో నొకఁడు జబ్బు

పడ పొలము కాపలాకయివచ్చి ధ్యానియై యున్నయీ భరతుని పల్లకిని మోయు వానినిగాఁ జేసిరి. అంత నితడు బాహ్యస్మృతి లేనివాఁడయి మెర్రక పల్లములలో తిన్నగా నడువని కారణమున రాజుకు బాధకలిగి మాటికి మాటికి నిందింప "రాజా! నేను శరీరముకాను నీ నిందలు నాకు తగులవు అను భరతుని వాక్యముఁబట్టి రాజు క్రిందకు ఉరికి ఇతనివల్ల జ్ఞానము పొందెను. ఇతని పేరనే మ౯ దేశమునకు భరతవర్షమని పేరు గలిగినది. (భాగవతము)

ఇంక బాహుబలి తపస్వి. తపస్సుచేసి యితడు ముక్తుఁడయ్యెను భుజబలి అనికూడ ఇతనికి పేరు గలదు. ఇతనికి గోమతేశ్వరుఁడని పేరు ప్రసిద్ధమయ్యెను శ్రవణబెళగోళ అను కర్ణాటక రాష్ట్రమునఁ బ్రసిద్ధమగు చోట 57 అడుగుల మూర్తి గలదు.

ఋషభుఁడొకసారి రాజసభలో ఉండఁగా నీలాంజన అను నర్తకి నృత్యము చేయుచుఁబడి చనిపోయెను. ఇది కనులారఁ జూచిన ఋషభునికి విరక్తి కలిగెను. ఇతఁడు దిగంబర దీక్ష గయికొనెను. ఇతఁడు కైలాసము దగ్గర ధ్యానియై యుండెను. ఇతఁడే జైన మతస్థుడగు మొదటి తీర్థంకరుఁడని జైనులు. జైన గ్రంథములును తెలుపును.

తీర్థంకరులు	తల్లిదండ్రులు	నివాసస్థానము	జ్ఞానము
1 ఋషభుఁడు	—		
2 అజిత నాథుడు	శ్రావస్తిరాజు జితశత్రువు రాణి విజయ	అయోధ్య	చైత్రశుద్ధ పంచమి
3 సంభవ నాథుడు	జితారి, రాణిసేవ	"	14 ఏండ్లకు జ్ఞానము
4 అభినందనుఁడు	సంవరుఁడు రాణిసిద్ధార్థ	"	28 ఏండ్లకు
5 సుమతి నాథుడు	రాజు మేఘుడు రాణి మంగళ	"	20 ఏడ్లకు
6 పద్మ ప్రభువు	కౌశాంబిరాజు శ్రీధరుడు రాణి సుసీమ	కౌశాంబి	6 నెలలకు

7 సుపార్శ్వ నాథుడు	రాజు ప్రతిష్ఠుడు రాణి పృథ్వీదేవి	వారణాసి	9 నెలలకు
8 చంద్రప్రభువు	చంద్రనగర రాజు మహాసేనుఁడు రాణి లక్ష్మణ	చంద్రపురి	3 నెలలలో
9 సువిధి నాథుడు	రాజు సుగ్రీవుడు రాణిరామ	కానంది నగరి	4 నెలలలో
10 శీతల నాథుడు	రాజు దృఢరథుడు రాణి నందాదేవి	బద్దిలపురము	12 నెలలలో
11 శ్రేయాంసుడు	రాజు విష్ణువు రాణి విష్ణుదేవి	సింహపురి	12 నెలలలో
12 వాసు పూజ్యుడు	రాజు వసుపూజ్యుడు రాణి సమానతి	చంపాపురి	12 నెలలలో
13 విమల నాథుడు	రాజు కృతవర్మ రాణి శ్యామదేవి	కపిల పురము	12 నెలలకు
14 అనంతనాథుడు	రాజు సింహసేనుడు రాణి సుయశ	అయోధ్య	12 నెలకు
15 ధర్మనాథుడు	రాజు భాను రాణి సుప్రత	రత్నపురి	2 ఏండ్లకు
16 శాంతి నాథుడు	రాజు విశ్వసేనుడు రాణి అచిర	గజపురము	12 నెలలకు
17 కుంద నాథుడు	రాజు సూరుడు రాణిశ్రీ	"	12 ఏండ్లకు
18 అర్హ నాథుడు	రాజు సుదర్శనుడు రాణి దేవి	"	3 ఏండ్లు
19 మల్లి నాథుడు	రాజు కుంభరాజు రాణి ప్రభావతి	మిథిల	వెంటనే
20 ముని సువ్రతుడు	రాజు సుమిత్రుడు రాణి పద్మావతి	రాజగృహము	11 నెలలకు
21 నమి నాథుడు	రాజు విజయుడు రాణి విప్రాదేవి	మధుర	9 నెలలకు
22 నేమి నాథుడు	రాజు సముద్ర విజయుడు రాణి శివారాణి		54 రోజులకు
23 పార్శ్వ నాథుడు	రాజు అశ్వసేనుడు రాణి వామాదేవి (ప్రభావతి)	వారణాసి	

ఇతడు పుట్టుక పుష్య కృష్ణ ఏకాదశి అనిల యోగములో నయ్యేను 19 ఏండ్లు సంచారము చేసెను. శ్రావణ శుక్ల అష్టమిని మోక్షము పొందెను.

మథనము

పూర్వులు ఆచరించి చెప్పిన ధర్మములు దేశకాలాంతరముల సుఖాభిలాషులు అలసులునగు జనులు సరిగా అచరింపక వికృతముగా అధర్మమును ఆచరించుటచే వానిని సరిచేయుటకై తమ జీవితములద్వారా మహానుభావులు పుట్టి నడచి చెప్పిరి. వానికి ప్రజలు ఆకర్షితులయి వారిని బట్టి నడచుచు వచ్చిరి. అవి ఆ కాలపు వారికి ఎవరికిని విరుద్ధముగా తోచక ఆదరణీయములయినవి. కాని ఆ మహానుభావుల జీవిత సత్యములను ధర్మ మార్గములను తరువాతి వారు సరిగా తెలిసికొనక గ్రంథములందుఁ గూర్చిరి. మరియు ఇంకను స్మృతులు మతములు వచ్చినవి. ప్రచారముచేసి వానికి మతములను పేరుపెట్టిరి. అవి పరస్పరము విభిన్నముగఁ దోచుటచే కొందఱు వానిని ఖండించుచు గ్రంథములు వ్రాసిరి. సామాన్య ప్రజలు వాని యర్థము తెలిసికొనలేక భిన్న భిన్న మార్గ ప్రవర్తకులయి యొకరి నొకరు ద్వేషించుకొను స్థితికి వచ్చిరి. కాని ధర్మము దాని భావమును శక్తిని తెలియరయిరి.

కాని మనము ఆ మహానుభావులు నడచి చెప్పినవి సరిగా గ్రహించి వారి నడతలనే ఆధారముగా తీసికొని ఆచరించుచు ధర్మమును ఉపాసించెదము గాక.

ఇట్లు

బుధవిధేయుడు

చర్ల గణపతిశాస్త్రి

భ గ వా న్ మ హా వీ ర

వర్ధమాన మహావీరుడు

(అహింసామూర్తి)

మొదటి ఆశ్వాసము

బాల్యము

మున్ను చైత్రశుద్ధ నవమి పుణ్యతిథిని
పొడమి సత్యవ్రతమును రాముడు ధరించె
ధరణిఁ జైత్రశుద్ధ త్రయోదశిని పుట్టి
వర్ధమానుఁ డహింసావ్రత బద్ధుఁడయ్యె 1

జననం బొందు తఱిన్ పురంబు ఫలపుష్పాలన్ మణిశ్రీలతోన్
ధనధాన్యంబుల వర్ధమానమయి యానందించుటన్ మెచ్చి హె
చ్చిన హర్షంబున తల్లిదండ్రి త్రిశిలా సిద్ధార్థు లాపుత్రుకున్
గని కావించిరి వర్ధమానుఁడను నన్వర్థంబయౌ నామమున్ 2

తియమామిడుల సభల్ తీరిచి గళమెత్తి
  కోయిలలింపుగా జైయొనర్చ
ఉద్యానవేదుల నొయ్యారమొలికించి
  నెమిళులు నృత్యభంగిమలు చూపు
కొలని పద్మవనాల నెలరాచయంచలు
  గళపు వంపులతో షికార్లు చేయు
ఆకువచ్చని చీరలల్లనఁజీరాడ
  నెరుపు మోములఁజిల్కలింపుగుల్కు 3

మలయమంద సమీరములలసి వ్రాల
తరుల రసికులు హాయిగ శిరసులూప
ప్రకృతి సుందరి పులకించి పల్లవింప
నుల్లసిలిసోలి భూమాత యొడలు మఱచె 4

ప్రకృతి పురికొల్ప సిద్ధార్థపార్థివుండు
అమరి చేయించు వివిధోత్సవములతోడ
వర్ధమానుఁడలరి శుక్లపక్ష చంద్రుఁ
డటు ప్రవర్ధమానుండయ్యె నఖిలగతుల 5

అహింస–ఆహారము

పాలు త్రాగును వండ్లరసాలు గ్రోలు
లాగికొని వేగ మధుర ఫలాలు తినును
ఉప్పుఁగారాల భక్ష్యములూరుఁగాయ
నోటముట్టఁడు పెట్టినం ద్రోచు సుతుఁడు 6

పువ్వుపుట్టినతోనె పుడమిలో నెల్లెడ
   సౌరభంబులు వెదజల్లునట్లు
ఉదయించి నంతనే యుర్విపైఁ జంద్రుడు
   పండువెన్నెల నింపివైచినట్లు
కంటికిఁ గనిపించి వెంటనే సూర్యుండు
   నంధకారము ద్రోసి యలరినట్లు
వీచివీచుటతోనె విశ్వాన వాయువు
ప్రాణంబు మేనెల్లఁ బఱపినట్లు 7

పెరుగుచునె వర్ధమానుఁడు విశ్వమందు
గుణములన్ జల్లి సుఖములఁ గూర్చి తమను
నడఁచి హాయిని గూర్చుచుఁ బ్రాణితతుల
మీరఁజేసి యందఱ హృదిన్ జూఱఁగొనియె 8

అరిషడ్వర్గజయము

అరులఁగెల్చి మహావీరుడగును సుతుడు
అని భవిష్యత్తు చెప్పిరి జ్యోతిషికులు
తనుజుఁడెదుటి వీరులఁ గెల్చుననుచు రాజు
తలఁచె, లో శత్రుగెల్చుటల్ తలఁపఁడయ్యె 9

తోడిమిత్రులఁ గూడియాడుటయేగాని
   తాను వారినిగెల్వఁ బూనఁడెపుడు
సకలవిద్యలలోన సారమెఱుగుఁగాని
   వాదవివాదాలఁ బరుగులిడఁడు
వ్యాయామశాలల బలము చూపఁడు గాని
   ఆత్మధైర్యమునందు నలసిపోఁడు
తెలియని విద్యలఁ దెల్పికొనుటెగాని
   ఆచరణను వెనుకాడఁబోడు 10

హింస—భీరులకృత్యము

శక్తియున్నపుడోర్పొండె శ్లాఘ్యమనును
హింసచేయుట భీరులకృత్యమనును
దేనికైనఁ బ్రతిక్రియ ద్వేష్యమనును
తాను బాలుఁడయ్యును వర్ధమానుఁడెపుడు 11

ఎవరైనన్ సఖులాటలాడునపుడున్ హెచ్చైన పంతంబుతో
కవియం జొచ్చిన, వాదులాడినను కిన్కంజెంది పోరాడినన్
కవియండల్గడు వెన్కకేగఁడును నిక్కంబైన ధైర్యంబుతో
నవుచున్నిల్చి ప్రసన్నమౌ మొగమునన్ గాంచున్ గిరీంద్రంబటుల్ 12

సౌందర్యోపాసన

పువుదోటన్ జనియొక్కయప్డు తరులన్ బూలందుఁ గుండ్రంబుగా
నవలం జిమ్మిన రంగురంగుల బలేయందాలు నందాల నుం
డి, వెలారించిన తావి చల్లదనముల్ నిర్ఘాంతుఁడై పోయి యు
ట్ల విలోకించుచు రాసుతుండెపుడు గండ్లే మేనె తన్నేయిడున్ 13

పూలతోట రాలియువాడు పూలతీర్లు
తలఁచి యాలోచనా మగ్నతను వహించి
యంతయందాలు తావులు నింతలోన
నేల మారిపోవునని కన్నీరునించు 14

ఒకమాఱాటల పాటలన్ మునిగియెంతో ముర్సిపోవున్ మదిన్
ఒకమారేదో తలంపు రాగమదిలోనూహించుచున్ నిల్చు, నిం
కొక మాఱాతఁడు బాల్యచాపలముతో నూరించు నెయ్యుంద్ర, వే
ఱొక మాఱెంతటి పెద్దలైనఁ గనకే యున్నట్టి వింతల్ గనున్ 15

అమాయకభావము

పట్టి యమాయక భావము
లుట్టి పడందిరుగ, బాలునూహ జనించున్
తట్టని పుట్టెడు బుద్ధులు
పట్టినిలుచు నెడ యువకు భావన మెదలున్ 16

మెత్తనగు పూలరేకల గుత్తగాను
అందములు చింది వాసనల్ విందుగూర్చు
రంగుల గులాబిపూవులు పరిబలి విసర
గుసగుసలుసోక నరమోడ్పు గొనునతండు 17

ఇంత యందాలు వెదజల్లి యొసగువిరుల
నడల యొయ్యారములుచూపు నంచబార్లు
అమల సౌందర్యమొలకించు విమల సరసు
లరసి యరయుచు మేన్తన్నె మరచిపోవు 18

అందముచిందు చెందొవల హాయినిగూర్చు పరీమళంబులన్
డెందము కదళింప మెయినే మఱపించు గులాబిపూలఁజె
న్నొందఁగఁగాంచి యింద్రియములున్నవొ లేవనున ట్లలౌకికా
నందమునన్ మునింగెనొ యనంగ సమాధి నతండు లీనుడౌ 19

— ఆచరణ —

కవితమెచ్చును పాటలఁగాంచి మురియు
భావుకుల భావమునమున్గి భావమందు
చెప్పుటయెకాదు చేయఁగాఁ జెల్లునంచు
నాచరణలోనఁ జూపఁగా నాతఁడెంచె 20

కాఁడు బాలుఁడు యువకుఁడున్ గాకపోఁడు
పెద్దయగు, నట్లనుచుఁగాఁడు పెద్దయసలె
అన్ని లక్షణములు పట్టె నతనిలోన
నెల్లవారును తమవాని నెంతురతని 22

ఎందఱు పుట్టలేదు భువినెందఱు క్రీడలఁదేలకుండి రె
ట్లెందఱు తించుఁదిర్గుచు పఠించుచు సత్యమెఱుంగలేద యా
యందఱవోలె నాతఁడును నాడుచుఁబాడుచు విద్యనేర్చు, నా
నందము పొందుఁగాని యొక నవ్యత తొణ్కిసలాడె బాలులో 23

భవనములందు మందిర విభాగములందును జిత్రశాలలన్
వివిధ విచిత్రఘట్టములు నేర్పుగ శిల్పులు చిత్రకారులున్
వివరముగా విలింపగమనించి యతండపుడందులోని గూ
ఢ విమల భావసంపద యెడంద గ్రహించును మెచ్చు నెమ్మదిన్ 24

వర్ధమానుని యభయత్వము

రణము గావించు వీరుల ప్రతిమలరసి
ఒకఁడు రెండవ వానిపై నులికిగాదె
పైఁబడుచుఁగొట్టు, నటుగాక భయముపడక
అట్లె నిలవఁ గొట్టఁగలండె యనుచుఁదలఁచు 25

చెప్పుటయెకాదు చేయఁగాఁజెల్లు ననుచు
చక్క వర్ణించుటయెకాదు నలుపవలయు
మిగుల నుపదేశములుచేయుమేలె తాను
చేయకొరులపై భారము వేయననును 26

ఒకనాఁ డామలకంబుతో సఖులుఁదా మొక్కాటలో నుండఁగా
నొకపాముచ్చటికేగుదెంచె, కని నెయ్యుండందఱున్ భీతితో
వికలత్వంబునఁ బాఱిపోయిరి మహావీరుండయట్లాతడిం
చుకయున్ విక్రియలేకయట్టె నిలువన్ జోద్యంబపామేచనెన్ 27

వ మఱియు నొక్కపరి యడవినుండి చెదరి బెదరి యొక మదపుటే నుంగు జనులపైఁబడ వారు పరువెత్తుటఁజూచి వర్ధమానుఁడా మదగజంబు దరి నిలువ నదియు నిలువంబడుటయు నందఱు నాశ్చర్యమునఁగన నది కట్టునడియె.

అది మొదలుగ మహావీరుఁడంచు నతని
నెల్ల మిత్రులు పిలువంగ నెల్ల జనులు
పిలువసాగిరి యతని నా పేరుపెట్టి;
నాటినుండియు నదె పరిపాటియయ్యె 2౩

మననమ్మున్ పొనరించుటన్ మనసునామంబొందు నామానసం
బున వర్తిల్లి మనుష్యుఁడయ్యె విషయంబుల్ పై వెవీక్షించుచుం
డిన వౌటన్ పశునామమున్ గనినపాణి శ్రేణిలో శ్రేష్ఠుఁ డ
య్యెను నేలాచెడుచేయు నంచుఁ దలపోయున్ వర్ధమానుండెదన్ 29

మనసో భూత భవిష్యదద్యతనసీమల్ దవ్వుచెంతల్ గనున్
కనులో ముందటనున్న వానిని కనున్, కాల్చేతులో వానికం
దిన వానిన్ గ్రహింపఁగాన మదిలోనేయెంచి సర్వేంద్రియా
లను పూతంబొనరించి చేయనెపుడున్ రాట్పూనుఁడెంచున్ గడున్ 30

కనువేళను వినువేళను
తినువేళను నాటలాడి తిరిగెడివేళన్
వినిచెడివేళను సతతం
బనిదానంబుగను వర్ధమానుఁడు మెలఁగున్ 31

సకల జీవకారుణ్యము

నునుపౌ పచ్చికబైళ్ళలో నడుగు మున్ముందాపి మెల్లంగ వే
యును, ఆ పచ్చిక నల్గిపోవునను, నందున్నట్టి జీవానికే
మినిగష్టంబు జనింపదాయను ఏమీ పూలుకోయంగ చె
ట్లును బాధన్ బడవేయునున్, తినెడు నపున్ పొందు సంకోచమున్ 32

మౌనసందేశము

పట్టు తివాచిఁబోలు నునుపచ్చికబైళ్ళ షికారుచేసినన్
కుట్టక నల్లి క్రుంగి యిదికూడ దికెవ్వరి ద్రొక్కకంచుఁదా
నిట్టు లహింస ప్రేమ కురిపించుచు మౌనముతోనె యుండితా
గట్టిగ బోధసేయునదె కర్మను నాచరణానఁ జూపెఁగా 33

వాసనఁ జిమ్మ యందము అపారముగాఁ గురిపించుచున్ గులా
బీ సురపొన్న తామరలు నిట్టి సుమంబులు కోయు చేతికిన్
వాసనలన్ వెలార్చును బాగుగ నందములార మౌనసం
దేశములిచ్చుఁ జెట్లును నదేపనిగా సరసుల్ వరాభ్రముల్ 34

ఇట్లు సమస్తమును మెత్తనై హత్తెడు చిత్తముతో పరికించుచుఁ దాముచేయు ప్రతిపనిలోను చిత్తముంచి పరిశీలించుచుండియు వరుసగాఁ గులక్రమాగతంబుగా వచ్చునలవాటులను మానఁదలచుచు మఱొక్కమారు వానికి లొంగి పోడుచు మనసున సంఘర్షపడుచు నేమి చేయువలయునో ఎట్లు ప్రాచీనమునుండి వచ్చినవానిని మాన్పవలయునో అని ఆలోచించుచు అచ్చట మెలగు స్నేహితులతోను నిత్యము కృత్యములుచేయు పరిచారికాబృందముతోను తర్కించుచు తల్లిదండ్రులకు ఈ విషయములు చర్చింప సంకోచపడుచునుండును. అయినను ఈ వర్ధమానుఁడు ప్రతిదినము ఆచరించుచు వానిని మరల మరల స్మృతికిఁదెచ్చుకొనుచు—

పసిఁడి పళ్ళెములోని బహువిధ భక్ష్యము
  లెటు తయారగునొ యోచించు నెపుడు
సింగారములకయి చెండ్లు పూమాలలు
  నెట్లు గట్టెదరొ ప్రశ్నించుచుండు
గురులుచెప్పు విషయాల్ కూలంకషముగా, వి
  చారించి మూలముల్ చర్చచేయు
పెద్దలు చెప్పెడి వివిధకథలలోని
  జయమెట్లువచ్చునో సరిగ నెఱుఁగు 35

తినునవియును సింగారించుకొనునవియును
  వినునవియుఁ గ్రోలునవియున్ గనునవియును
చెప్పునవియు ననియిటు చెప్పనేల
  అన్నియును దెల్సికొని మూలమరయు నతఁడు 36

*విద్వాంసుని ప్రశ్నలకు సమాధానము

ఒకమారొక విద్వాంసుఁడు
వికట ప్రశ్నంబులడుగ నట వినియాయధ్యా
పకుఁడు జవాబిడమి భూ
పకుమారుం డిడె బుధుం డవాక్కయిపోవన్ 37

చదివెన్ పూర్వచరిత్ర కావ్యకథలన్ జర్చించె శాస్త్రంబులన్
మెదిలెన్ దేశవిదేశ సంగతులతో మించెన్ ధృతివ్యక్తియున్
కదిపెన్ పూర్వవిచారణా విషయముల్ గావించె ధర్మంబులన్
చదివెన్ చిత్తములోని దుర్గుణము లాశల్ వర్ధమానుండొగిన్ 38

యౌవనము

ఎక్కడలేని యందములు నీతనిమేనికి వచ్చిచేరెను
న్నెక్కి మదించి బొమ్మడరెనెంతలు కండలుతేజ, నంసముల్
మిక్కిలి కాళ్ళుపిక్కటలె నెకొని బాహులు జానులంటె న
మ్మక్కి! మొగంబు పై కెగిరి యన్నిటినెక్కుచు నేలెరాజ్యముల్ 39

యువతులెకాదు వల్ యువకులొత్తిలియూరకనిల్చి చూతురా
యవయవ సన్నివేశములనాగి గ్రహింతురు శిల్పులున్ గవుల్
ఎవరును చూడకే పలుకరింపక పోవరు వీలు చిక్కినన్
గవిసిన యేన్గుగున్నవలెఁగాలిడె యాతని యౌవనంబహో 40

అవయవ మొక్కటొక్కటిగ నారసి తీసిరచించి శిల్పులున్
కవులెవొ యెట్టులో చెటిపి వ్రాయుచు చెక్కుచుగీసి యుత్తమై
యవునొకొకావొ వారలకె యయ్యెదియట్లులెయప్పగింతమే
లవు, చేయుచోఁగమలమౌర గులాబిని చీల్చిచూచుటొ 41

నయముందెల్పి ప్రవర్ధమానుచుండన్ వర్ధమానుండొగిన్
ప్రియపుత్రుం దలిదండ్రులొ త్రిశలయున్ సిద్ధార్థుఁడున్ మెచ్చియా
వయసుందానికిఁ దగ్గ విద్యయును రూపంబైన సౌందర్యమె
ల్లయు సౌశీల్యము మించుటన్ గుసగుసట గావింత్రులోలోననే 42

---

*ఇంద్రుఁడు విద్వాంసుని రూపమున వచ్చి ప్రశ్నంబులడుగ నిచ్చిన యా సమాధానములే జినేంద్ర వ్యాకరణ రూపము నొందెనని యందురు,

ఇంతటి వర్ధమానుఁగను నీభువి యెంతటి పుణ్యభూమియో
యింతటి వర్ధమానుపిత లెంత యదృష్టము గన్నవారలో
యింతటి వర్ధమాను సఖులెంత పురాకృత భాగ్యవంతులో
ఇంతటి వర్ధమానుఁ గొనునింతియు నెంతటి ధన్యురాలహో 43

ఎపుడేవిందులో యుత్సవంబులొమరేన్నృత్యాలొ ప్రాసాదమం
డప కక్ష్యాంతర సీమలన్ జరుగుచుండన్ వచ్చి బాధించినన్!
అపుడా మిత్రులఁగూడిపోయి కని లోనానందముం బొందుగా
ని, పనిం బూనితనంతఁబోవఁడెపుడేనిన్ వర్ధమానుండిఁకన్ 44

వరిస్థితులమార్పు

ప్రతిజీవనంబు సదా పరిస్థితి వశంబై మంచియో చెడ్డయో
మతియోచించి యొనర్చు నాస్థితి శుభంబై యున్న నెవ్వాడు దు
ష్కృతి చేయండుగదా పరిస్థితుల నేయీప్రాజ్ఞులౌవారు సం
స్కృతి గావించిన నెంత యొప్పుననుచున్ జింతించు రాట్సూనుడున్ 45

ఎవరేన్ వాదవివాదముల్ సలుప నందేయుండి యాలించు నె
య్యవి ధర్మంబులొ వర్ధమానుఁడవి నిత్యంబున్ సమర్ధించు నె
య్య వధర్మంబుగ లోనఁదోచునవి సౌమ్యంబార ఖండించు నె
య్యవి బోధింపఁగ రాక గూఢమగునో యవ్వాని బోధించెడున్ 46

కొందఱు వర్ధమానుని సుకోమల శీలము మెచ్చుకొందెరిదన్
కొందఱు పొంగు నంగముల కూర్పుల కచ్చెరువొందు చుండ్రిఁకన్
కొందఱు తీర్పఁజాలని నిగూఢ సమస్యలు తీర్పుమెత్తు, రే
కొందఱొకారయేయొకరు గూడ నెఱుంగరు తన్మనః స్థితుల్ 48

వివాహ ప్రసంగము—

వ. సుందరుఁడు యువకుఁడునగు వానిని జూచి యీతఁడెవ్వతెను పెండ్లియాడునో యని లోకులనుకొనుట పరిపాటియై యున్నదిగదా! అట్లే యీ యౌవన సౌందర్య సౌశీల్యాదులఁగని లోకులు గుసగుసలు వోవుట చూచుచు పెండిలి పెండిలియను మాటలు అందఱనోట వెలువడఁగా.

పెండిలిమాట విన్నవెదొ వింతగఁబల్కను వర్ధమానుఁడీ
పెండిలికేల తొందరలు విద్యలకాల మిదంచుఁదండ్రనున్
పెండిలి ముచ్చటల్ కనఁగ వేడుక చెందును మాత, లోకులో
పెండిలి యెప్పుడెప్పుడని వేచెదరెక్కడలేని తొందఱన్ 49

పెండిలియీడు రాకమునుపే సఖులేమిటి బంధువులేమి యొ
క్కండును నూరుకోక వెనుకాడ కదేపనిగాఁగతోడనే
యండల దండలంబడుచు నందఱు తొందరపెట్టఁ దండ్రియిం
కుండఁగలేక కన్యకయి యాళ్ళ పురంబులు చూడసాగెఁగా 50

సఖులొక్కండురు పెండ్లిసంగతుల ప్రస్తావంబు చేయంగను
న్ముఖతం జూపఁడు వర్ధమానుఁడింక నామోదమ్ముచూపండయా
సఖులెంతో బలవంతపెట్టునెడలన్ మౌనంబు తోడన్ హస
న్ముఖుఁడై యుండునుగాని విసుగుంబొందండు తానెప్పుడున్ 51

కల్లిమాటకాదనక వివాహమునకంగీకరించుట

తన మిత్రుల్ బలవంతపెట్టినను నాత్మన్ సమ్మతిన్ జూపఁడై
నను మాతాపిత లేగుదెంచి తనయున్ ప్రార్థింప నవ్వారి ప్రా
ర్థనఁ గాదంచును త్రోసివేయకయుఁ బూర్ణాంగీకృతిన్ జూపకుం
డెను గానీ తనతల్లి దైన్యము గనన్‌లేకుండి యొప్పెన్ వెసన్ 52

ఎవరైనన్ మదిఁ జిన్నఁబుచ్చుకొనిన్ వీక్షింపనేలేఁడె హె
చ్చవగన్ జూచుచుఁగుంది తాననుభవించున్‌గాని యెన్నండు వే
రెవరిన్ బాధపడంగ నీకయునదే యెట్లేని పోగొట్టు న
ట్టి వుపాయంబులు చూచువాఁడెటులనిట్లీతల్లి చింతన్ గనున్ 53

తమ్ముఁగని పెంచి ప్రేమించు తల్లిదండ్రి
చిన్నఁబుచ్చుకొనుటను వీక్షింపలేక
వర్ధమానుఁడు స్వీయ వివాహమునకు
విముఖుఁడయ్యు సుముఖుఁడయ్యెఁ బితలకొఱకు 54

పెండిలికొప్పుట విని సవయస్కులు
నుబ్బిగంతులు వైచి బొబ్బలిడిరి
ఈ వార్త యూరిలో నెల్లెడపొక్కఁగ
నూరివారలు చేసి రుత్సవములు
మన మహావీరుని కనురూప సుందరి
యెంతదృష్టవతొ యంచెంచి రెల్ల
రితని వివాహము వీక్షించు మనమెంత
ధన్యులమొ యనిరి తత్పురిప్రజ 55

అంత నెచ్చటినుండియొ స్వాత్మజాత
నా యశోద నిడుదమని యాత్మ తలఁచు
సమరవీరుఁడనెడి రాజు శ్రవణపథిని
పడియె వర్ధమానుఁడు పెండ్లికొడఁబడెనని 56

వర్ధమాన మహావీరుఁడు

రెండవ యాశ్వాసము

(వర్ధమానుని వివాహము)

ఇది హర్షంబున నాలకించి కులమందెచ్చైన మాణిక్యమై
యుదయంబైన యశోదయన్ సుతను నీ యుత్కృష్ట పుత్రుండు కే
లు దొవంబట్టగ నిత్తునంచుఁ గబురుల్ తూర్ణంబుగా దూతచే
నదనన్ రాజుకు ప్రీతితో సమరవీరాఖ్యుండు పంపన్ వెసన్ 1

సరెయని త్రిశలా సిద్ధార్థులరసిమెచ్చి
సమరవీర భూవరునకు జాబుపంప
నాతఁడును మహానందమంది మూర్త
మునుచి పెండ్లి మహోత్సవమును పొనర్ప 2

ఆకసంబంటుచు వలరుకేతులఁ గట్టి
తెల్లని పట్టుచాందినిని గూర్చి
ఇంద్రధనసులటు లెగురఁదోరణములు
వాకిళ్ళఁబూర్ణ కుంభములనిల్పి
ముత్యాలహారాలు మురువుగ వ్రేలాడఁ
గొమరుపూవుల గుత్తులమరదిద్ది
భవనాలఁ గక్ష్యలఁ బలురంగు రంగుల
ముత్యాల ముగ్గులు పొలుపుదీర్చి 3

అంతిపురినెగాక యఖిల పట్టనమున
నొగి వివాహ శుభమహోత్సవంబు
సమరవీరనృపతి జరిపె సత్వరముగ
సుహృదయ వ్రతకు యశోద సుతకు 4

అపుడు వరాంగనలైన యామె చెలికత్తెలు ఆ కుమార్తెకు తలంటు పోయు సుగంధతైలముపూసి సుగంధామలకపుఁ బిండితో నలుగుపెట్టి మణి కుంభములతో నభిషేకించిరి. స్నానమైన పిదప నీటఁదడిసిన వసనంబువీడి శారదరాత్రి పండువెన్నెలనుబోలె ఆమె తెల్లని యుందాలిడు పట్టుపుట్టమును దాల్చెను. సింగారించుటలో జాణలయిన యామె చెలియలు నాలుగిండ్ల భవనంబున నామెను కూర్చుండఁబెట్టి రంగురంగులును, సువాసనలును, చిమ్ము పువ్వులు కురులందుఁ దుఱిమి వివిధ భూషణంబులచే నలంకరించిరి. అపుడు ఆ తరలేక్షణకు నల్లవి పట్టుకుచ్చులవంటి మెత్తనివి నునుపైన పెనుకురుల కొమ్ముడిలో విచ్చిన మల్లెపువ్వులను తుఱుముఁగా నామె చెల్లాచెదరైన చుక్కలచే నిండయిన కటిక చీఁకటి గల యాకసమువలె శోభిల్లెను. సుంత వంకరలగు కురులచే నామె మోముఁ దామర గ్రుమ్మరించు సౌరభంబుల కాసపడి ముసరి వ్రాలిన తుమ్మెద బార్లవలె ప్రకాశించెను. సిందూరము రంగరించి యా పెండ్లికుమార్తెకుఁ బెట్టిన చేరు చుక్కయును ప్రభుత్వాధి కారము పొంది చెలాయించు మన్మథుని ప్రతాప బాలచంద్రునివలె భాసిల్లెను ఆ కమలేక్షణ చెవుల వేలుచున్న గఱికపోచలును మూడులోకములను గెల్చిన మన్మథునికీర్తి కేసరములవలె విజృంభించుండెను. కస్తూరి పంక ముచే చిత్ర చిత్రములుగఁ జెక్కునందు రచించిన రేకలవలయము చంద్ర బింబ శ్రీలు కురియు మబ్బుల గాలులచే లోన మలినమైన యద్దమువలె నందముల గ్రుమ్మరించుండెను. నల్లని కాటుక పెట్టిన యా మీనలోచన కన్ను మిగుల తీవ్రమైన హాలాహల పంకముపూసిన యనంగుని బాణమువలె మెఱసెను. ఇతరులకు సాధారణముగాని యెఱుపుగలయామె మోవి యిది వఱకట్టిది లేని లత్తుకరంగుతో నింత యైశ్వర్యములఁ గురిపించుచుండెను. మఱియును

ముత్తెముల కుండలములతోఁ బొలుచు వధువు
క్రొత్త చిఱునవ్వుచే ముద్దుగొలుపుమోము
రెండు దైపులఁగల పుండరీకములకు
నడుమఁ దనరు శరత్కోక దనము గెలిచె 5

ముత్తియముల సరంబులన్ మురువులీను
కంఠమునఁ బొల్చువధువెంతొ కాంతులొలికె
ముత్తెపుం జిప్పలను శంఖములను వెలికి
గ్రక్కి వెలుఁగు సముద్రపు లహరివోలె 6

మంచి గంధపుఁబూఁత రచించమించి
నల్లయగురు రేకల నుల్లసిల్లు వధువు
మేను, యమునా తరంగాలలోను గలియు
మెసలు గంగానదియవోలె నెసఁక మెసఁగె 7

మెఱయు గుండ్రని ముత్యాల సరములొప్పు
విమలగాత్రి వక్షఃస్థల మమరియుండె
చెల్ల చెదరైన చుక్కల నుల్లసిల్లు
నస్తశైల శృంగంబును నతకరించి 8

మూఁడు వళుల చేఁదగు నడుమునఁ దనర్పు
వక్షమున నూగు హారాలు వఱచుచుండె
జలపు జల్లులు కప్పిన చక్కవలును
మసలు నదివోలెఁ బెండ్లికుమార్తె వఱలె 9

మణుల మొలనూలిఁ జుట్టంగఁబడిన నడుము
దనరు నరపాలమౌళి యాతనయ యపుడు
వార్ధిమణి గర్భవేలచే వలయిత మగు
సైకతము గల్గు వసుమతి సరణినుండె 10

ఎత్తయిన జొమ్ము పర్వతమెక్కుచున్న
మదనునికి నూతకట్టిగాఁ బొదలునట్టి
నీలిరంగు నిందీవర మాలవోలె
ఆమె నూగారుపంక్తి యొయ్యారమొలుకు 11

వెలలేని పైఁడినగల నలరునామె
పూవుగుత్తుల నడతీవఁ బోలె
లత్తుకరక్తిచే హత్తు నామెపదాలు
లేయెడంలోఁ దమ్మిచాయ గెలిచె
అందాలుగన నద్దమరసెడి యా కాంత
పూర్ణశశి గల తూర్పు దిశమించె
హస్తాబ్జమునఁగాక స్వాంతాబ్జమందుఁబు
రోధసుల్ రక్ష సూత్రాదులిడిరి 12

ఇటు కుమార్తెను పెండ్లి యింపులెన్నొ
వెలయు సింగారములు దీర్చి, పెండ్లికొడుకు
రాక కొఱకు సమరవీరరాజు వధిని
గడుఁ గుతూహలత నెదురు గనుచునుండె 31

అంత నా రాజసూనుండగు వర్ధమానుడును జలకంబులాడి సుగంధము మేన నలంది ధౌత వసనంబులు దాల్చి లోకులలోచనముల నానందపెట్టు వివాహంపు టలంకారములకుం దగిన భూషణంబులు తల్లిదండ్రులను స్నేహితులను సంతోషపెట్ట ధరించి

బంగరు సన్నదారముల బాగుగా నేసిన పట్టుకండువా
హంగుగ వల్లెవాటుగ నొయారమదాల్చి మెఱుంగు దీవియల్
రంగులు చిమ్మఁగన్ దగు శరత్సమయంబుల మేఘమాలచే
నింగివలెన్ విరాజిలుచు నెమ్మదికెంతయుఁ గూర్చె మోదమున్ 14

పృథుల వక్షస్థ్సలంబున వేలుచున్న
ముత్తెములమాలచే రాజపుత్రుఁడలరె
ఎడఁద చటియు దరినిచుట్టు వెలసియున్న
మెఱఁగుఛాయ పదముచేత మేరువటులు 15

మధుర గంభీర తనువున మసలు నతఁడు
కొమరు పడగంపు ముత్తెపుఁ గుండలముల
నమరె సూర్యచంద్రుల మండలముఁ లచేత
మురువుగానుండు మేరు భూధరమువోలె 16

మంచి గంధంబు లలఁదఁగ మించె వరుఁడు
అలఁతి యెండ నెఱ్ఱని యుదయాద్రివోలె
గైరికాది ధాతులలము గజముపోలె
సంజ కెంజాయ నద్దిన చంద్రుఁబోలె 17

మణుల భూషణమును దాల్చు మహితుఁడతని
అద్దమునఁ బ్రతిబింబించినట్టి బొమ్మ
భానుమండల మధ్యస్థుడైన పూరు
షోత్తమునివలె శోభల నొంది వెలిఁగె 18

మీఱి సమాజమౌ నతని శరీర కాంతి
భూషణంబయి యెంతయు పొలుపులీనె
ఇతర మాణిక్య భూషణా లెల్లనైతె
వాని కైశ్వర్య చిహ్నలై పరిఢవిల్లె 19

ఆణిముత్యాల గొడుగు పైనమరియుండ
వేగ వింజామరంబులు వేయుచుండ
భద్రగజముపైఁ గూర్చుండ వరుఁడువేడ్క
త్వరగ పెండ్లివారింటికి తరలివచ్చె 20

అటువచ్చిన గణరాజ వంశతిలకు
సమర వీరరాజంతట సరసు వరుని
గేశియాన్వయ తిలకుఁడౌ క్షితిపుఁడపుడు
దూరముననె గని తనంత చేరఁబోయి
పెండ్లిపందిరి కిందికి వేగతెచ్చె 21

అంత రాజపుత్త్రుఁడు మండపమందయున్న
పూర్ణచంద్రాస్య నా రాజపుత్రిఁజూచె
హస్తమున విలాసముఁగ ఫుల్లాబ్జమూని
కాంతి విఱఁజిమ్ము వారిధి కన్యఁబోలె 22

దేహకాంతుల వెన్నెలల్ దెసలఁజిమ్ము
నా నృపాత్మజ నుత్కంఠతోనె చూచు
రాజసుతని యానంద పారావరంబు
పొంగిపొర్లి గట్టులు దాటి నింగిముట్టె 23

ముత్తయిదువలు చేయించు పుణ్యమైన
పనులనన్నియు వారు చెప్పినటు చేసి
పెండ్లికూతురుతోపాటు పెండ్లికొడుకు
పెండ్లిపందిరి దరినున్న వేదికరిగె 24

హవిసులంపైకి జ్వాలలు నరుగు నగ్ని
కెదుటఁ గూరుచుండి యా పురోహితుఁడు తాను
నూతన వధూవరులచేఁ బ్రీతితోడ
నింకఁ జేయఁదగునవి చేయించె సరిగ 25

గుణమణీ ఖనియౌ నృపసతు తనువదెల్ల
మెండు పులకాంకురములచే నిండెఁగాని
కంఠమున నుండి విపుల వక్షంబుదాఁకఁ
గ్రాలు పూమాల కేసరాల్ గప్పివైచె 26

కనుగొనఁగోరి ముందునకుఁ గ్రమ్మఱఁ గ్రక్కున సాగిపోయి సి
గ్గున వెను వెన్కకున్ మరలి కొండొకచోటున నిల్చిపోయి యా
యనువున నామె క్రీఁగనుల యంచులచూపులు తాదృశస్థితిన్
వెనుకకుఁ బోవలేవ మఱి వెంటనె సాగక యూగులాడెడిన్ 27

పెండిలి మహోత్సవ సముద్రవీచి నేర్చ
సుడుల చక్రభ్రమణ లీలనడలఁ బోలె
వరుఁడు వధువుతోఁబాటుగా వహ్నిచుట్టు
మూఁడుసార్లు ప్రదక్షిణముల నొనర్చె 28

అది వఱకెపుడున్ జూడని యింపుగుల్కు
రూపుదాల్చియున్న వధూవరులను జూచి
హోమవహ్ని ప్రదక్షిణ జ్యోతిరుచుల
వంకయిడి తల వంకించి వలెను మెచ్చె 29

నృపతిపుత్రిక తన పురోహిఁడు చెప్ప
అగ్నిపైని పేలాలను నపుడుఁ జల్లె
చివురు దొడిగిన తియమావి చెట్టుపైని
గాలికల్లాడు తీవియ పూలు వోలె 30

తొరగ బయలుదేఱిన హోమ ధూమపంక్తి
ఆమె మోము దామరపువ్వు నంటియుండి
క్రొత్తదియు నీలిదియు పొడుగుదియునైన
తమ్మితూడు రూపంబును దనరియుండె 31

హోమవహ్నినుండియు లేచు ధూమపంక్తి
వరునిపాణిని గ్రహించి స్వచ్ఛమైన
ఆమె మోము నందంటియు సందగించె
వద్మమునం దిర్గు తుమ్మెద బారువోలె 32

హోమవహ్నినుండియు లేచు ధూమపంక్తి
వేఱుశశి భ్రమఁబడు పరివేషమట్లు
వఱచు కాటుకవలె, స్రుక్కువడనమట్లు
వాడు నల్లకలువవలె వఱలె మిగులఁ 33

వ॥ ఈ విధముగా పాణిగ్రహణ మహోత్సవమైన పిదప ప్రియురాలైన యశోదతోఁగూడ గిరి వర్ధమానుడు తన యత్తమామలకు దల్లిదండ్రులకు తక్కుగల పెద్దలకు నమస్కరించి వారి యాశీస్సులుపొంది సమస్త బంధువర్గములు అభినందించుచుండ సమరవీర రాజధానివెడలి నిజరాజధాని చేరి పురవీధుల నూరేగుచుఁ బ్రదక్షిణముచేయు సమయమున ఆ నూతన దంపతులఁ జూచు వేడుకలో నొడలుమఱచు నా పురసుందరుల విలాస చేష్టలీ విధముగ విలసిల్లినవి.

వధూవరులను జూచు పురసుందరుల విలాసచేష్టలు

చెలువమిన్న యొక్కర్తు క్రొంజిగురుఁగేల
నెఱుపుఁ దామరపూదండ నిట్టిదాల్చి
స్వయముగవరించు కోర్కెతో బలెను దొరగ
రాజధానిలో మెట్లమార్గంబు దరిసె 34

వరుని వధువును కనురెప్పపాటు లేక
నరయు కంటికి నడ్డగుననుచు నెంచి
నీలికాటుక దుడిచి విశాల నయన
యొకతె కిటికీదరికి వేగనుఁరికివచ్చె 35

నగలుపెట్టుకొని యొడలిన్ నగలచేత
కప్పినయెడ నా శరీరానఁగలుగు సహజ
కాంతి కనఁడని కాఁబోలు గాత్రమందు
నగలు దాల్పకయె కిటికీన్ దరిసె నొకతె 36

విచ్చి వాసించు దీనిని వీనులందుఁ
దాలిచినఁ దుమ్మెదలు వచ్చి వ్రాలినన్ను
బాధపెట్టవచ్చునని యుత్పలము నొకతె
చెవులన్ దీసివేసి కిటికిచేరె త్వరగ 37

రాజసుతు మోముచూచు హర్షమునఁ బొడము
పులకలే వక్షమునకు విభూషలనుచు
చెప్పుటకుఁబోలె మెయి విసర్జించి పూఁత
యొకతె కిటికీదరికి వచ్చి యుండిపోయె 38

పరపురుషుఁ బతివ్రత చూడవలదటంచు
చెప్పి యడ్డుట కననొక్క చెలి యురశన
నడుమునుండి జాఱియుఁ గ్రిందఁబడుచు కాళ్ళ
పట్టుకొనియుండి గట్టిగా వదలదయ్యె 39

ఒంటిపేట ముత్యపుసరం బొకతె మెడను
కేలుఁదమ్మి చేఁబెట్టకే కేలుదమ్మి
దానినిందాల్చి మనసు తొందరలు చేయ
నతనికిం గాన్కయిడుట కోయనఁగ వచ్చె 40

ఆ వధూవరులను జూచు నిచ్చఁగలుగు
పౌరకాంతలచే సౌధభాగములును
దట్టమయి జగంబులఁ గెల్వఁదలఁచు స్మరుని
సైన్య నివహ ప్రతిమలట్లు సొరునింపె 41

వీధి వీధులందు నొయ్యార్ల వింత వింత
వంకర కటాక్షములు వానిపై నిబడియె
సౌధజాలాల నడ్డగించంగఁబడిన
యొడలుగల పుష్పశరు పూవుములుకులట్లు 42

ఒక యుయువము కంటె వేఱొక యువయువ
మిఁక రమణీయమగుటనందేగలేక
చెవి విభూషదాఁకఁ బ్రసరించిన యపాంగ
మున విశాలాక్షు లరసియుఁ గనరుతృప్తి॥ 43

విస్మయంబున ఱెప్పయే వేయకున్న-
పద్మములకు మిత్రములైన-వారి కనులు
యతని యంగము లందెల్లఁ బ్రతిఫలింప
నతఁడు సాక్షాత్తు తగె సహస్రాక్షుఁ డటులు॥ 44

ఎచట నెచటకైతె కుమారు నెల్లమేన
నంగనలు తమచూపుల నంపినారొ
అచట నచటనె తత్కాంతు లనెడు జిగురు
పాలచేబలె వారంటఁ బడిరి మిగుల 45

కదలి మెదలకుండను విప్పు కనులతోడ
నాతురతఁ జూచు పూఁబోండ్లయాత్మ జార్తి
పోవఁ గొట్టినదివలెఁ దత్పుత్రమూర్తి
వనితల ప్రతియొక్క హృదిలోపలను జొచ్చె॥ 46

అపుడొకతె యెల్లమెయిఁ బులకాంకురముల
నిండి తన్ముఖాబ్జముతోడ నేమితేడ
కనని చేతిలోని విలాస కమలమపుడు
కనులుమూసి యాఘ్రాణించె మునిఁగి ప్రీతి॥ 47

మహిత మాకర్షణపు సిద్ధ మంత్ర మతను
కడనె మణి యుపదేశంబుగని జపింపఁ
దలఁచి ముక్తాక్ష మాలికం బలెను నొకతె
పాణి ముత్యాలసరము త్రిప్పంగఁ దొడఁగె॥ 48

చిలుక ముక్కుఁబోలిన గోటి చివరచేత
పాణియందున్న మొగలిపూఁఱట్ట రేకు
పయి నొకతె సన్నగీతలు వ్రాయఁ దొడఁగె
వానికిన్ స్మర లేఖలు వ్రాయు దానిఁబోలె॥ 49

బొమ్మగీయు చిత్రఫలకమ్ములను కుంచెఁ
జివురుఁ గేలున ధరియించి చెలువ యొకతె
తనదు బొమ్మనుగీసి యాతనికి నీయ
యత్నమును జేయు నట్టుల నలరియుండె॥ 50

సంతతము మీఁద పడునన్న స్మరుని పువ్వు
ములుకుల పరాగవర్షాలఁ గలుషమైన
యదియ పోలెను నట నొక సుదతిచూపు
వెలికి వెదజల్లు కన్నీళ్ళ గలదియాయె॥ 51

మఱియు నొక్కతె గగుర్పాటుచే నందములీను గండపాళి కలదై మనోభవుని చిత్ర గృహప్రవేశమున మొలకలు పుట్టిన మంగళ పాలిక వలె విరాజిల్లినది. ఆకర్ణాంతముగా లాగిన శరాసముగల మదనుని బాణ పుంఖముల ఱెక్కలగాలిచే వలె విసరఁ బడుచు జాఱుచున్న యుత్తరీయము గలిగి యొకతె కంపించెను. బయలు వెడలివ వేడి చెమట బిందులచేఁ జిత్రితమై యొక్కతె దూరముగా లాగఁబడిన చెఱుకువింటి తీవెనుండి వెడలు ముత్యాల సరముల నంకురితమై యుండెను. మనోవీధియందుఁ బ్రవేశించిన మదనునిచే చిమ్మఁబడిన పాద పరాగజాలములచేత శబలిత విగ్రహము గలదివోలె నొక్కతె ఎక్కువగా వివర్ణభావమును పొందెను. మఱియు నా పుర సుందరులిట్లు ఆ దంపతులను గూర్చి యనుకొనఁ దొడఁగిరి. కులగిరి వలె శ్రేష్ఠుఁడైన పరమ సుందరుఁడైన యీ కుమారుని భర్తగాఁ బొంది యీ బింబాధర యితర జన్మలలో నెంత యగణ్యమైన పుణ్యమును జేసినదో గదా, అమృగములకుఁ బుట్టినిల్లైన చంద్రబింబమును లక్ష్మికి నివాస స్థానములైన పద్మములను పూర్వము సృజించుచు సుందరవస్తు నిర్మాణ పుణ్యమును అభ్యసించి పిదప విధాత ఈ వదనమును తీర్చి దిద్దెను గాఁబోలు. భువనత్రయ నిర్మాణకాలములో పోగుచేసి ప్రోగుచేసి సమర్పించిన సౌందర్యపు ముద్దచే పద్మసంభవుఁడు బహుశా ఈ యువరాజును నిర్మించియుండును. గడియవలె దీర్ఘమైన బాహువులు గలిగి మూఁడు లోకములచేఁ గోరఁదగిన శోభగల యీ యువకుని చూచుటకు లోకత్రయజ్ఞుఁడగు బ్రహ్మ మనకిపుడు పదివేల కన్నులను నిచ్చి యుండవలసినది మఱి

యెందుకట్లు ఇచ్చినాఁడుగాఁడు వీని వదనామృత రశ్మి బింబమునుండి బయలుదేఱిన సౌందర్యామృతమును ఉపయోగించుటవలన నెవరి నేత్ర యుగము ఈ జన్మలోనే అనిమేషభావమును పొందకుండును" అని యిట్టి యుదారములైన పురసుందరుల వాక్యములను వీనులవిందుగా ఆలకించు చున్న నాగణవంశ ప్రదీపకుఁడైన రాజపుత్రుఁడు కుండగ్రామము పట్టణమును ప్రదక్షిణముచేసి రాజాంతఃపురమును ప్రవేశించి దూరమునుండి వంగిన శిరస్సుతో అంజలి ముకుళించి తన యర్ధాంగితోఁగూడి కడు సంతోషముతో పొంగిపొరలు తండ్రికి నమస్కరించెను. అపుడు సిద్ధార్థభూపతి యనుకూలురాలైన భార్యనపుడు పొంది యిపుడు దూరముగావంగి నమస్కరించు చున్న కుమారుని లేవనెత్తి పైకెత్తి భుజపంజరముతోఁ బులకాంకురములు నిండిన గాత్రముగలవాఁడై యాదరముమీఱ గాఢముగాఁ గౌగలించుకొనెను.

అవల బంగారు పళ్ళెరాలందు వెలుఁగు
ముద్ద కప్పురంబు దీపములను దాల్చి
ముత్తయిదువలు భద్రాసమునను నున్న
నృపతి సుతునికి నీరాజనాలిడిరి ప్రీతి 52

అటులన్ బెండిలియాడి విశ్వములఁ గీర్త్యబ్జాక్షి స్థాపించి సం
కట పూర్ణ త్రిజగంబులన్ మనుప దీక్షన్ మధ్యబంధించి యు
త్కట పుణ్యంబులఁ గూర్చు పుత్రుఁగనుచున్ క్ష్మాపాలుఁ డానంద సం
పుటితో లోనఁదలంచె స్వోత్తమకులమ్మున్ శత్రుముక్తమ్ముగా 53

ఇది

రెండవ ఆశ్వాసము

— — —

వర్ధమాన మహావీరుడు

మూడవ యాశ్వాసము

యశోదా వర్ధమానుల విహారములు

వర సౌభాగ్యమునిండు నూత్న వయసున్ బ్రాపించు దేహాన భూ
వర పుత్రుండు సనత్కుమార సముఁడై భవ్యాంగియౌ నా యశో
ద, రమింపన్ శచితోడ నిందుఁడటు-తత్తద్రమ్య సౌధాంత రో
పరిభాగంబుల సుందరోప వనులన్ వాహ్యాళిఁ దేలెన్ దమిన్ 1

మఱియున్ సర్వము వైభవంబుగల యాజ్ఞా నాథుఁడత్యంత సుం
దర నూత్నోజ్జ్వల యౌవనంబున మహా నందంబునం ద్రేలి గ్రు
మ్మరు యోగ్యాత్మజునిన్ ఋతూత్సవములన్ బాటించి కొల్వన్ నిరం
తరయోగ్యంబగు మూఁడు మేడలు వడిన్ గట్టించెఁ బ్రీతిన్ బురిన్ 2

ఆతఁడా సౌధములందుఁ జిత్రతర విన్యాసాల్ విశేషాల్ దన
ర్చు తలాలందును నప్సరోంగనలటుల్ శోభిల్లు వారాంగనా
తతిఁ జూపించు విలాస నృత్య గతులన్ దర్శించుచున్ దైహిక
స్మృతిపోవన్ విహరించె భోగములచేఁ జిత్తంబులాగం గడున్ 3

మండుటెండల మాడు మహితాతప జ్వరంబు
చల్లని జలముల శాంత పఱచి
సకల వనంబులఁ జరియించు నెమిళుల
కరయ నృత్యములు నేర్పు గురువె యగుచు
ఘనవాతములచేఁ గాఱు మేఘంబుల
దిక్కుదిక్కులఁ బంపి దీప్తిగనుచు
నల్లని నింగియన్ నల్లత్రాచు విడుచు
కుబుసంబువలె మేఘ కులముగనుచు 4

ఎలమి గూర్చు వర్షాకాల మేగుదెంచఁ
గని విహార మండపమెక్కి కాంతతోడ
ఒక్కతరి వర్ధమానుఁ డువిదకంత
జలదములఁ జూపి వర్ణించసాగె ప్రీతి॥ 5

ఇటు సరోజాక్షి! వీక్షింపుమీ మొయిళ్ళు
ఎటుల జలధి నీళ్ళఁ గనుచుండనే హరించె
ప్రబల గగన విలాస దర్పణమునందుఁ
జొచ్చఁగువలయ బింబాల సొంపుగాంచె॥ 6

వంగు కనుబొమ్మ కలదాన! వర్షలక్ష్మి
మెఱపుఁ దీవెల పుడకల మిగులఁబఱపి
ప్రోవుచేసిన కాటుకఁ బోలుమబ్బు
దొంతరల నింగి పాత్రమున్ సంతరించె॥ 7

చిరముగఁ బ్రవాసమేగి వచ్చిన పయోద
పాంథుఁడపుడె క్రొత్తగ విప్పి బాగ చిక్కు
దీసిన కురుల జడలట్లు దీప్తి చెంది
కాఱుమబ్బుల మాలలు కానిపించు 8

వేసవి నిప్పురాల్చిన బయల్ దేఱిన
        పొగలట్లు మేఘముల్ పొదలె మింట
ఇంద్రు భీతిని వార్ధి యెడదాగి ఱెక్కల
        నెగురు కొండలువోలె నిదె మొగిళ్ళు
మెఱపుఁ దీవెల నిండు మేఘాంబరము, తుదిన్
        బగడాల బురదల వార్ధిఁబోలు
వని నృత్యములు సల్పు ధ్వనిచేయు నెమిళుల
        మెఱపుఁ గండ్లిడి మేఘుఁడుఱిమిమెచ్చు 9

నెమిళులున్ బాకలూడి సర్పములఁబట్టి
పెద్ద కేకవేయుచుఁ బురుల్ విప్పియాడు
వర్షఋతువు కంసాలి మబ్బనెడుగీటు
రాతి గీయు బంగరుగీత గ్రాలు మెఱపు॥ 10

బాహ్యదేహంబొ మలినమై పరిఢవిల్లు
నాదు మానసమొ విశుద్ధమై దనర్చు
అనుచు మెఱసెడి మెఱపువంకను వెలింగి
మబ్బు విడఁదీసి చూపునామాడ్కిఁ దోఁచ॥ 11

వరకుల గిరి శృంగములందు మెరపులగలఁ
గూడియున్న మేఘముల పంక్తులును, ధరణి
మోయుచును నాలుగు సముద్రములకు మధ్య
దగు వరాహపు హలపు గీతలను బోలు 12

విస్మయశ్రీ గలిగి దానవీర్య మొప్ప
మూఁడులోకాలు గెల్చి నీ మొగిలురాజు
పైకి నెత్తినట్టి విజయధ్వజములేమొ
యనఁగఁ దరళాక్షిరో! మెఱపు లవిగొ మెఱయు॥ 13

హంసలను దోలెడి వేత్రయష్టు లగుచు
ప్రోషితుల భయపెట్టఁగనో లోలనయన!
త్రిప్పు కేళి ప్రేళ్ళులు వోలె దీప్తిచెందె
నీ మెఱపుఁ దీవెలాకాశ సీమయందు॥ 14

ప్రియా! చూడు. ఈ మెఱపుదీగ యను నారిఁగూర్చి యింద్రధనుసు అను వింటిని లీలగాఁగాని వర్షా ఋతువనెడి కిరాతుఁడు శర (=బాణ, జల) ప్రసారములచే భూమిని పుండరీక (=పద్మము- వ్యాఘ్రముల) శూన్యముగా నెట్లు చేయుచున్నాడో, సర్పములను నెమిళ్ళు కక్కిన మణులవలె నీయార్ద్ర ప్రచండమైన వర్షాధారలచేఁ గొట్టఁబడిన రత్నగర్భయగు భూమిలోనుండి చిమ్మఁబడిన రత్నోపలఖండముల కాంతులనెట్లు అధికముగాఁ జిమ్ముచు

న్నవో, అవిగో శరత్కాలపు రాత్రివేళ యందలి యాకాశమువంటి క్రొత్త పచ్చని పచ్చిక బయళ్ళపైని నిండుసంజలో నెఱ్ఱని నక్షత్రములవలె యీ యార్ద్ర పురుగులు ఎట్లు ప్రాకుచున్నవో చూడు భూమ్యాకాశములకు మధ్య స్థలము ఎంతదో కొలుచుటకు బ్రహ్మ పంపిన కొలత్రాళ్ళవలె నీ నీళ్ళధార లెట్లు మేఘములనుండి పడుచున్నవో. చకోరాక్షి! ఇటుచూడు ఎక్కువగా బకబకమని వాగు కొంగలతో ఈ మేఘమాలిక శంఖములుదాల్చి చెఱకు విలుకాని ప్రయాణమునకు జయభేరిని మ్రోగించు నటులున్నది. అదిగో అక్కడఁ గాఱుమబ్బులనెడి యేనుఁగులు కొంగల యొయ్యారమువంటి శంఖకంఠములుగలవై ఘీంకారములనెడి యుఱుములతో వప్రక్రీడకుఁబోలె కొండలమీఁదికెట్లు వంగుచున్నవో. ఇటు దిక్కాంతలు మెఱపులనెడి సంపెంగ దండలు ధరించి యింద్రధనస్సు లనెడి యందములైన శిరోభూషణములతోఁ గొత్తనీటిధారలుగల మేఘమాలలువంటి పిచికారి గొట్టములతో నటులు ఒకరిపై నొకరెట్లు నీళ్ళు పోసికొనుచుండిరో. గీష్మమును జయించి యాకాశ భువనమును ఋతు సార్వభౌముఁడగు వర్షాఋతు చక్రవర్తి ప్రవేశించుచుండఁగా ఘనులు (మేఘములు గొప్పవారును) కట్టిన తోరణ మాలికలవలె నీ యింద్ర ధనుస్సులెట్లు విలసిల్లుచుండిరో. మేఘమనెడి యేనుగు చఱియలనెడి గండ ముల దురదఱపోవుటకై దిగంత భిత్తులను రాచుకొనఁగా రాలినవివలె ఈ వడగండ్లు చెల్లచెదరైన నక్షత్రములవలె తెల్లని ఛాయల రంగుగలిగి ఇవిగో ఇటుపడుచున్నవి. మేఘాల నీళ్ళతోపాటు ముత్యములను గూడ సముద్రము నుండి తీసికొని తిరుగఁ జిమ్ముచున్నవివలె ఈ వడగండ్ల మిగులఁ బ్రకాశించుచున్నవి. ఆకాశమండలమున మెఱపుల పుంజములనెడి యగ్నివర్షముతో నెట్లెట్లు విజృంభించున్నవో యట్టులటువలె పాంథులహరిణే క్షణల మనస్సు నందు మన్మథాగ్ని ధ్రువముగా విజృంభించుచున్నది. గీష్మతాపముచే మండిపోయిన వన స్థలి స్ఫుటమై కందళి (=పుట్టగొడుగు) అను చేయిచాచి మనోహరములైన నెమళ్ళ కేకలచే మేఘుని జీవనమును (=నీళ్ళను, జీవితమును) ప్రార్థించుచున్నదివలె నున్నది. అడవి కడిమి పువ్వులను వికసింపఁజేసి పూవుఁగింజల్కలపు పుప్పొడులను ఁసికొని యీ మంద మారుత కిశోరములు ఆడియాడి యలసిపోయిన నెమిళ్ళ నర్తకుల యాటల యలసటలను బోఁగొట్టుచున్నవి. విశాలాకాశవీధిలో నిట్టటు సంచరించు మేఘములకాలి ధూళులువలె మందముగా జలకణములు పడుచున్నవి. మెఱపు

ఆకాశమండలమును పిలువఁగా నవవైద్యుతాగ్నిని సాక్ష్యముగానుంచి అట ఋతువనెడి పురోహితుఁడు నదీ సముద్రులకు వీచికా వాణి గ్రహణమును చేయించుచున్న వాఁడువలె నుండెను. అమృతముల ద్రవింపఁజేసి సర్వ సంపదలను గలిగించు నావర్షాకాలమె కనుక లేకపోయినచో ఈ యశేష భూమండల మండలమును అన్నివిధముల గొడ్డురాలయి యుండెడిదిగదా॥

అని యిటుల ప్రియతోడుత నధిప సుతుఁడు
వాకొనుచునుండ మేఘంబు లూకొనుచును
సిగ్గుపడుచున్న యువివోలె దిగ్గుహలను
విడిచి యటనుండి మాయమై వెడలిపోయె॥ 15

దిక్సతులు పూసికొనెడి నేతిదగు పూఁత
రాజహంసలు విహరించు రాజవీధి
పద్మినుల యౌవనంపు విభ్రమపులీల
యయిన శరదృతువట విజయంబు చేసె॥ 16

తను విలాస సంపదల సజ్జనన మొంది
వరబలాక లొప్పు మెఱపుఁ బ్రణయురాలి
విరహమునఁబోలె మౌనంబు విన్నఁదనము
పొంది మేఘులు వెడ్డవెలఁబోయి చనిరి॥ 17

అడఁగిన స్వగుణముల వెల్లడి యొనర్ప
లజ్జపడి వర్షకాలముల్ క్షయముపొంద
అమల దిగ్మృగాక్షుల మోదహాసములటు
రాజహంస మండలములు ప్రకటమయ్యె॥ 18

అధిక ముత్సుకతగల రాయంచ పిండు
శ్రవణములకు బాధ యిడు కోలాహలంబు
విని వియోగినులు తరుణీ జనము నింద
పఱచుఁ గ్రౌంచరంధ్రకరుని పరశురాము 19

చెలఁగి యేడాకుల చెట్ల పుష్పాళ్ళ ది
    జ్మఖ పరిమళ మార్గములుగ నయ్యె
మదియించు నేన్గులమదము విజృంభింప
    నేగినన్ వానలుః నేర్లు పొంగె
సకల కళానిధికర పంక్తిదిశలఁ జా
    పియుఁ గుముద శ్రీలవేగఁ జొచ్చె
ద్విజరాజుఁగని లజ్జ వెలిపట్టు వెన్నెల
    ముసుగుతో దిక్కాంత మురువుచూపె॥ 20

తపన దావానలంబుచేఁ దగులఁబడిన
చీఁకటి తమాల వృక్షాల చెంత గాలి
చెదరగొట్టిన బూడిద చెన్ను దాల్చె
శారదాంబుద మాలిక సముదయంబు॥ 21

వసంతఋతు వర్ణనము

వచ్చెన్ వసంతఋతువున్ వడి నింతలోనన్
మెచ్చెన్ ద్విరేఫకులముం బిక గానరీతిన్
గ్రుచ్చెన్ స్మరుండును పువుల్ ములుకుల్ జగానన్
చొచ్చెన్ గృహాలు మలయచ్యుత మారుతంబుల్॥ 1

భయదుఁడౌ యము మహిషంబువలన మిగుల
భయపడిన వాఁడువలెఁ జండభానుఁడిపుడు
యముని దక్షిణదిశనుండి హయముఁద్రిప్పి
హిమగిరికి నుత్తరమువైపు నేగినంత॥ 2

మీనకేతను నాజ్ఞ వ్యాఖ్యానపఱుచు
విమల చంద్రోదయ ముఖాన నమరియుండి
లలిత సూక్ష్మ వరాంబరుండగు వసంతు
వరుని గ్రహియించి వనిఁ బుష్పవతిగనయ్యె॥ 3

పండుటాకు కంచుకముల వదలివైచి
మొగ్గగమి గగుర్పాటుఁ బొడమఁజేసి
తీవియల తుమ్మెదల కురుల్ దెసలఁ గదిపి
ఆ వసంతుఁడు విహరించెఁ బూవు వనుల॥

మంద మలయ మారుత రథమందునెక్కి
దిగ్విజయ యాత్రకై బయలుదేఱు స్మరుని
పయిని పూవు కొన్ను పేలాల వానయయ్యె
గండుకోయిల కూతె శంఖరవమయ్యె॥

వీచుగాలికి లేచు విరిదోట పుప్పొళ్ళు
స్మరు దిగ్విజయయాత్ర సైన్యధూళి
పరభృత వర్గాల వనవిహారంబులు
స్మరు బాణముల ప్రోగువఱచు వనులు
స్మరవీరు శరములంబడు వైరిశరములై
భృంగాల్ ముసరు గుత్తివిరులు వఱలు
విరి దేనెలన్ నిండి భృంగాల్ ముసరు పువుల్
స్మరు నభిషేకించు మణిఘటాలు
మలయమారుత శిశులు ప్రోగులుగఁ బెట్టు
పోకతోటల సరిక్రొత్త పూలపంక్తి
మదన నరపతికిని గాలి పొదువవీచు
ఆ వసంతు చామరమాల యటుల వెలయు॥

గండుగోయిల లనఁగజయఃకథ కూజి
తములు చూతపువనీ స్థలులఁ జదివె
ప్రమద మధుప దానరాజి మారుతహస్తి
స్త్రీ మానహృ ద్వప్రక్రీడ సలిపె
అనిల నృపతి పందురై చూతగజ డిండి
మాల భృంగతతి జేజేలొనర్చె
చివర మొదలుదాఁకఁ జెట్లు జివురుటెండ
మానినీ మాన తమస్సులడపె

సతత వికచ సుమ మరంద వితత నదులు
వనములను నదీమాతృకలనుగఁ జేసె
పువు మరంద నదీతటిఁ బుప్పొడిసుక
తిన్నెఁ బ్రియులతో భ్రమరాళిఁ దేనెలానె॥ 7

తీవెల యుయ్యాలఁ దేల్చి భృంగిని భృంగుఁ
    డూపె తెక్కలగాలి యూదియూది
పువ్వు టశోకపుఁ జెట్లఁ బువుఁదేనెఁ గ్రోలించె
    రతిసోలు భ్రమరిని భ్రమరుఁ డొదిగి
తీవెల తల్లుల పూవు గుత్తి స్తనాల
    భ్రమర శిశులు తేనె ప్రాలుత్రావె
పలుపోర్లఁ జివికిన విలునారివిడిగ్రొంజె
    అకు వింట నళిమౌర్వి లాగె స్మరుఁడు
మరు విజయగాథల వసంతు దరిని నేర్చి
రెమ్మ రెమ్మఁగోయిల శిశుల్ రేగి మొరసి
మగిడి కొమ్మచేతులనెత్తి మావితరులు
పాంథులకు స్మరాజ్ఞలఁ బికధ్వనులఁ దెలిపె॥ 8

కామినీ మానవు గజమాపు హేమాంకు
    శంపు మోదుగు కోశములు వెలసె
పొగురు తుమ్మెదఁబోలు మోదుగు గుత్తులు
    పొగఁజిమ్ము నిప్పుల పొలుపుచూపె
భ్రమరులరప్పించు సుమగుచ్ఛ మది రాహు
    నందు ముద్దగనైన యిందుఁబోలె
చందన ద్రుమ సర్ప సంగంబుచేఁ బోలె
    చందన వాయువుల్ చంపు విరహి
స్వమధు దుర్దిన తమసుల వనపులక్ష్మి
    పంపనేగి దూతిక తెచ్చు భ్రమరి నొకతెఁ
జాటు వాక్యములఁ గొని యాశ్చర్య ఫణితి
    భ్రమర యువకుండు విహరించె స్వైరగతుల॥ 9

పొగడ పూఁదోట యుత్తమ వనిత ముఖపు
సిద్ధ గండూష మధ్వభిషేకములను
అనుభవించి క్రొత్త మొలక లనెడి మిషను
సొంపు గగురుపాటు ప్రమోద శోభఁగనియె॥

తీయ మావితోట షికార్లుతీయు నవ వ
సంత లక్ష్ముల యందెల వింత రవళు
లటుల నింపుఁ గోయిలల శ్రావ్యంపుఁ బలుకు
లఖిల జనుల వీనుల విందు లాచరించె॥

నెలత నును మోముదమ్ముల నిండియున్న
మధు రసంబుల మర్యాద మరగి క్రోలి
పొగడగున్న దానినె మరి మిగులఁ గ్రక్కె
ప్రీతిఁ జిమ్మెడి పువుఁ దేనెకై తవమున॥

తరుల పరిమళ లహరుల నెఱపుచున్న
ముదిత సకల దిగంతర నములలోన
మలయగిరి మంద పవనముల్ మసలి మసలి
దీర్ఘముగ జలక్రీడలఁ దేలియాడె॥

స్మరుడు గుండ్రముగా భృంగమౌర్వి లాగ
వెడలు టంకారముల నిండి కడు ధ్వనింప
సకల సాంసారిక మతులు వికలమొంద
మావి పూతముల్కలవాన మహిని గురిసె॥

నడిమి వయసునఁ గొత్త యందాల వెలసి
మహిత కాముడటుల వర్ధమానుఁ డపుడు
సమర వీరాత్మజ యశోద సకియతోడ
లలిత సహస్రాక్షుఁడు శచితోవలె మెలంగె॥

ఇది మూడవ యాశ్వాసము

— — —

ఇటులు రాకొమరుఁడు కోర్కె లెనయుచుండ
ప్రియ యశోధనయుగు యశోదయును కనియె
శుభ ముహూర్తమునందును-ప్రభువు త్రిశల
లతిగ హర్షింప -ప్రియ దర్శ నాఖ్య సుతను

తనయను ప్రియ దర్శనఁగని
యనయమ్మును వర్ధమానుఁడానందములో
మునిఁగి మరియు యశోదయె
కనిన ప్రసవ బాధఁదలఁచి కలఁగును కుములున్ 1

ప్రజ లనెదరు ప్రసూతి వైరాగ్యమిదిశ్మ
శాన వైరాగ్యమదియని; దాని భావ
మేమియని వర్థమానుఁడూహించి తెలిసి
దాని నిజము చేయఁగ మదిం దలఁపసాగె 2

వః ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీత్, సంతానమను తీగను త్రెంప కుము. అనుసూక్తి చొప్పునను "ప్రజాయైగృహమేధీ స్యాః వంశము నిలుపు సంతానమునకై గృహస్థుఁడవు కమ్ము అను సూక్తి ప్రకారమునుస త్యము తెలిసి సంతతికై పత్నిని తగుకాలమునఁ గలియుట బ్రహ్మచర్య మనియు మోహమున భార్యనైనఁ గలియుట వ్యభిచార మనియు పరాశర వ్యాసా దులు సంతతిని గన్న పిదప ఆ మరణాంతము సదా బ్రహ్మచారులుగనే యుండిరి, వారుబ్రహ్మచారులే, కనుక పుత్రియయినను, పుత్రుఁడయి నను ఒకటే. సరే ఇంక తానుబ్రహ్మచర్యమె పూనవలయుననియు భావించి యట్టి దృఢ దీక్షతో నుండఁ దలఁచె. 3

ఒకనాఁడిట్లు తలంచుచున్ మనమునం దూహించి యాపుత్రి జ
న్మకు అపత్ని యశోద యెంత వ్యథయానాడొందెనోగాదె దీ
నికి ఈ కోరికగా నిమిత్తమని జన్మింపంబనేలేని జీ
వికయే వెళ్లఁగఁబుచ్చు వేగతుల భావించెన్ మనోవీథిలో 4

కోరిక లేక యేశుభము గూడ నొనర్పఁగ లేముగా యిఁకన్
గోరికయుండవచ్చు, మదిఁగోరిక యుయ్యది శుద్ధమైన నా
కోరికచే ఁజెడు లోగలుగకుండు, నదే వికృతంబయైన నా
కోరిక చెడ్డచేయు నిటు కోరికకై యొక కోర్కె వచ్చుఁగా

కోరిక యన్న దేర్పడుటకున్ మన, యాకలి హేతు; వాకలేన్
తీరుటకై భుజింపనగుఁదిండియు మేనును నిల్పుకొంటకే
మీరిభుజింప నన్నమును మేనికిఁజెడ్డయుఁ జేయు దేహమున్
ధారణమున్ బొనర్చుటకు తగ్గదె జీవి భుజింపఁగావలెన్

కోరికలున్ వికారములఁగూర్పక యుండుట కెల్లయప్పు, డా
హారము శుద్ధమైనయెడ నత్తరి సత్త్వము శుద్ధమౌను, ఆ
హారము కృత్రిమంబయిన నాత్మకు మేనికి నెంతొహాని చే
కూరుచుఁ గాల పక్వమగు కూడెభుజింపఁగ యుక్తమౌఁగదె

వ। మరి మనము భుజించు నాహారము మత్య మాంసాదులు జీవులఁజ(
పుటవల్ల వచ్చినవే గదా. ఇంతేగాక అన్నము శాకాహారములోఁగూడ అగ్గి(
జలలోని జీవములుగూడఁ జనిపోవుటయు వానిని మనము చంపి తిన
టయు జరుగు చున్నదే. అయితే మనము వానిని ఆగింజలను గూడ,ఁదినక
పోయినచో మనబ్రతుకెట్లు సంభవించును, మనము బ్రతుక వలయును
గదా వానిని దినకున్నచో బ్రతుకుటయెట్లు.

జీవికి జీవి నన్నముగ సృష్టియె చేసెనటందురీ
జీవికి జీవినన్నముగఁ జేయుని పద్ధతి యున్నదొక్కొ, యే
జీవిని జంపకుండఁగనె జీవము నిల్పుట శక్యమౌనె యం
చీవిధి వర్ధమానుఁడిఁక నెంతయొ యెంచెఁగడున్ మనంబునన్

ఆకలి తీర్చుకొంటకెదొ ప్రాణి తినన్‌పలె గింజలే యవుం
గాక, మరోయుపాయమది కల్గినయప్పుడు జీవభక్షణం
బె కడు ఘోరపాపమగు, నిందుకుమానవుఁడెట్టి శిక్షకేన్
లోకమునందు నర్హుఁడగుఁ, గ్రూరపు హింసను చేసినందుకున్

వ॥ స్మృతులలో వానప్రస్థ ధర్మములలో "వర్జయేద్భుజవధం" గింజలను జంపుట మానమని యున్నదేగదా. వానప్రస్థుఁడేగాక గృహస్థుమాత్రము గింజల నెందుకు తినవలె. అందులో జీవమున్నదే. ఒకజీవిని చంపినను, బాధించినను—ఒకజీవిని బాధించి నందుకు మనముకూడ ఎప్పుడో యొకపుడు బాధించిన పాపము ననుభవింప వలసినదేగదా. పాపులకు శిక్ష చేయువారు లేరా. 11

లోకులలోని పాపులను క్రూరత నా యమ కింకరుల్ కరం
బా కొరడాలఁగొట్టి నరకాదులఁ గ్రాగెడినూనె, గాన్గ లం
దే కడు, దిప్పి చీల్చి నుదురేల కుఁబాప మటంచు నెంచ, క
య్యో! కడుఁగోసి వండి తినుచుందురు జీవుల గింజలన్ నరుల్ 12

బియ్యము: గోధుమల్ విసరి వండియుఁదిందు
మటులవ్వి మరుజన్మ మనలఁ దినవె
మినుములు పెసలును మనము రుబ్బియు వేచి
తిన నవ్వి మరుజన్మ మనలఁ దినవొ
చెఱకులు తేగలు చీల్చి యెటులఁ దిందు
మటు చీల్చి మనలను నవ్వి తినవె
సలసల ఁగ్రాగెడు తిలల నూనెల వేచి
యెటు తిందు మవి పుట్టియటులఁ దినునొ

పక్షులును కోళ్లు మేకలు పంది చేప
లాది జీవులు పాప, మే మాచరించె
ఎటులఁగష్ట పెట్టిన వాని నటుల మనము
చిత్రవధచేయ మనకట్లు చేయ వొక్కొ. 13

దోమలు కుట్టునప్పుడవి దూరముగాఁజనఁద్రోలఁజంప నా
దోమల యాకలెట్లుచనుఁ ద్రోలినచోనిఁక వానికేదియా
భూమిని నన్నమౌను మనబొందియకాక, యిఁకన్ దినంగ నిం
దేమి లభింప దొక్కొ యిట నేదియుపాయమె యుండునో గదా 14

వ॥ అయితే మనమీ పాపము నుండి – జీవజంతువులనేకాదు గింజలను గూడఁ దినుట నుండి తప్పించుకొను నుపాయమే లేదా యిట్టిపాప మొందిఁ గట్టకుండ జీవింప లేమాయని మాటిమాటికదే పనిగ భావించు వర్ధమానుడు ఇట్లను కొనెను. 15

లోకములోనఁ జెట్లు భువిలోనికి వ్రేళ్లను బంపి నీరముల్
చేకొని పెద్దవై బ్రదికి చిక్కని చక్కని పండ్లనిచ్చునౌ
రా! కల దీయుపాయమిటు లావుల చెట్లను బిడ్డకోసమే
గా కడుఁబాలు పండ్లనిడి కాచును బ్రోచు నహింసతో భువిన్ 16

గింజల బిడ్డ కన్నమిడి గింజలపై నిడినట్టి తియ్యనౌ
గుంజును సృష్టియేల సమకూర్చెను, జీవికిఁగాక; చూడనా
గుంజుననెంతొ సూక్ష్మముగఁగూడ నెసంగును జీవులన్నచో
గుంజును గాలి నీళ్లు దినకుండను పీల్చక త్రాగకుంటెటుల్ 17

వనులన్ బెంచక వృద్ధిపొందు మృగముల్ పాలిచ్చి సంతానమున్
మనుచున్ మర్త్యులో తాము పెంచుట సగంబా బిడ్డకుంబోఁగఁద
క్కిన భాగంబును దాము గైకొనుట దుష్కృత్యంబుగా దంతగా
తన బిడ్డంగని పెంచు భార మిలలో దల్లి న్సదా యుండుఁగా 18

కనుకన్ దూడకుఁబోఁగఁదక్కినవి పాల్ గైకొంచుఁ బండ్లందుగుం
జునె భక్షించుచు గింజలన్ తగినచోట్లందు క్షేత్రాలయం
దును మార్గంబుల రెండువైపులను నెంతో శ్రద్ధగాఁ జల్లి వా
నిని నీర్వోయుచుఁ బెద్దవౌ దనుక నెంతేఁ జూచి పెంచన్దగున్ 19

మరిపక్షుల్ పశులన్నజ్ఞానమదియేమాత్రంబులేనట్టివే
నరుడోజ్ఞానముగల్గుజీవిగద, జ్ఞానంబుండిలేనట్టి పా
మరుఁ బోలెన్జరియించు టర్హమొకొ యేమౌ ముక్కునేమూసికొ
న్న రవంతేనియు గాలిదూరదె యదిన్ మానంగ జీవింతుమే 20

కనుకన్ దీనికి నుత్తమంబయిన కార్యమొక్కండె యొప్పారు ఏ
దన, సృష్టింగల పాలుపండ్లు గొననాహారంబు సిద్ధించు, జీ
విని నేమాత్రము చంపనట్లగును, జీవింపంగ వీలౌను దీ
నిని గూడన్ మరి హింసయన్న జగమే నిర్జీవమై శూన్యమౌ

ఇందు తప్పని హింస యహింస క్రింద
వచ్చునని పురాణములును స్వచ్ఛమతులు
విమల తీర్థంకరులు నంద్రు; వీరి మాట
త్రోసిపేయదానిది యది త్రోయుటెట్లు

లేక గాలిని నీళ్ళ నిల్పినదెయైన
ప్రాణియది నీళ్ళగాలిని త్రాగఁబీల్చ
ఒడలిఁజొచ్చి జీర్ణముగాకయుండునేమొ
అట్టి యణువాత్మ జఠరాగ్ని యణచదేమొ

మఱి యది యట్లు తిండినే గాదు బట్టను గూడ నహింసతోనే దొరుకునట్లు
సృష్టి చేసెఁ గదా ఔరా ఏమి ఆశ్చర్యము!

ప్రత్తిగింజకుఁ బైనున్న మెత్తనైన
దూదితో బట్ట చేయనౌఁ గాదె, గింజ
జంపనక్కరలేదిటు సర్వమందుఁ
తిండి బట్టయు హింసలేకుండఁ గలిగె

పొట్టకై పాలు పండ్లును బట్టకొఱకు
ప్రత్తి, బూరుగుదూదిని పాన్పు కొఱకుఁ
గూర్చి సృష్టియెంత యహింస గూర్చెనౌర
దీని గ్రహియింపఁడేమియు మానవుండు

తినుటకే బట్టకే గాదు తనువు శుచికి
గింజపైనున్న దానిలోఁ గెరలు నురుగు
కరము నుసిరి కుంకుడులు షికాయలిచ్చి
పరిజకహింసనె పరిశుద్ధి పరలఁ గూర్చె

శ్రమతో నీ కృషికై తటాకములికం ద్రవ్యంబనే లేద చె
ప్పి మరేలా! యతి వృష్టియున్ మరి అనావృష్టుల్ పయింబడ్డఁ గొం
చెము యిబ్బందియు లేద క్షామమనలే చేకూర దీపండ్ల వృ
క్షములన్ నిల్పుచుఁ బెంచుచు దయయహింసా దీక్షఁ బాటించరే.

జగతిలోఁ దిండికొఱకు స్త్రీ జాతి వంట
యింట శ్రమగ నవసరమె యేర్పడదిఁ క
సృష్టి యిట్టి వరము ప్రసాదించియుండ
మనుజుఁడేల కొలుచెయిఁ గాల్చుకొనుచు నుండె?

నరు కర్తవ్యపు సప్త సంతతులలోన తోట యొక్కండు గా
దె, రవంతేని తలంచడే, గ్రహములందే నీటుగా గాలిలో
పరువుల్ తీసిన గొప్పయౌనె యకటా ప్రాణాలు తీయంగ వం
దురఁ డేమాత్రము పాలపండ్ల వరముల్ తోపించినన్ సృష్టియున్

పాలన్‌బండ్లను వంచిపెట్టవలె, నిల్వైయుండవెన్నాళ్ళయా
పాలున్ పండ్లతిన్నైన వంచఁగలఁడా స్వార్థంబెయుడ్డౌనుగా
ఏలా మర్త్యుఁడు నిల్వయుండి ధనముల్ వృద్ధింగడుంగూర్చ ధా
న్యాలన్ ప్రోవులు పెట్టి కోటులు ధనంబార్జించి శాంతిన్ విడెన్

జగమందెల్లెడ నెన్నిలేవు ఫలవృక్షాల్ మామిడున్ ద్రాక్షలున్
తెగఁబండ్లెప్పుడు నిచ్చునట్టి యనఁటుల్ తియ్యందనంబొంది యొ
ప్పగు సీతాఫలముల్ సపోట పనసల్ బత్తాయి బొప్పాయి తీ
పగు ఖర్జూరము రేగి నేరెడులులోనా పండ్ల కేలోటగున్

చెట్టులెవరి యుసురుపట్టి తీయవు చూడు
ఎన్నొ పండ్లు సతతమిచ్చుఁగాని
ఇంతయేని తెలివి యేమి లేకున్నదే
ఆచరణము లేనిదంతబరువె

వ. మఱియు మనుజులకు పాలుపండ్లు సహజమైన యాహారము అందుకు తగిన జీర్ణశక్తి యవయవములు సృష్టి ఏర్పఱచెను. పుట్టిన పిదప పాలను

త్రాగగలడు పండ్లు తినఁగలఁడే కాని శాకాదులు మత్స్యమాంసాదులు తినఁ జాలఁడు. చిన్నపుడు తల్లులు చేయు సాధనము మీఁదనే ముందుగా ఉప్పు పులుపు కారము మాంసాదులు తినఁగలిగె. మాంసాహారులగు పిల్లి కుక్క పులి సింహము లోనగువానికిఁ గూడ వేనిని జంపకుండ ఆహారము లభించు నెడ నెంత బాగుండియుండును గదా. ఇట్లు సృష్టి ఏల యేర్పఱచ లేదో గదా, లేదా ఆ యేర్పాటు విషయము మనకుఁ దెలియదా. ఇట్లు అర్థము కాని సమస్యలను దెలిసికొనుటకె గదా మన విజ్ఞానమంతయు.

పులులు పిల్లులు సింహములు మొదలు పెద్ద
జంతువులు చిన్నవాని, బీజముల నరులు
తినకపోయిన, భువి నిండి మనకు నిలువ
చోటగునె యన్ననది సృష్టి చూచుకొనును.

వ. కాన అట్లని మనమేల తెలిసికొని పాపము చేయవలయును. సరె అది యటులుంతము, ఇంతియె కాక, ఇట్లు చెసినచో మనకు సుఖముగూడఁ గలదు.

వండఁ బనేమి లేదు బాగుగ మూతలు పెట్టనక్కరే
ముండదు పంచదార పనియుండదు కారమునుప్పు తగ్గినన్
మెండయినన్ రవంత వ్యథ మేకొననక్కరలేదు కత్తియే
దుండదు బాగుచేసికొనుటుండదు హాయిగ నుండ వీలగున్

హెచ్చుగఁ దిండిపోతులయి యెప్పుడు మ్రింగుచు నొళ్ళు పొట్టలున్
పెచ్చుగఁ బెంచి రోగములు పెరుకుపోవగ జబ్బు మీద జ
బ్బచ్చుపడంగ మందులదె పాటుగ మ్రింగుచుఁ దిండిమానకే
నిచ్చలు జీవులెల్ల నవినీతికి పాలయి హాయిగాంతురే

బొక్కచు; దీపియున్ మొగము మొత్తగఁ గమ్మనిదింక దానిపై
నెక్కువ తీపిదిన్, మరియు హెచ్చుగఁ గారము, దానిపైని గై
పెక్కడు త్రాగుడుల్, రసములింకను, వేడివి, పైని చల్లవిన్
తిక్క జనింపఁ, దించును, గణింపరు, పాపము చేయుచున్నటుల్

ఉండెడు, గాక దేవుఁడిఁక నుండకపోవును గాక దేవుఁ బో
నిం, డిట దేవుతోడను బనేమిటి, చేసినయప్డు పాపమే
వండదయేమి చేసినది పాపమొ పుణ్యమొ నేడొరేపొ తాఁ
బండకపోదు కారణముఁబట్టియె కార్యము సంభవించుఁగా

తెలివిగలవాఁడు మనసున్న ధీయుతుండు
ఇంతమాత్రమాలోచన పొంతపోవఁ
డేమి మూర్ఖుని బుఱ్ఱకు నేమి యిదియు
కొఱకఁ బడదె, పొడలవాటె కొంపముంచె

ఇంత వరముండ ఆనకట్లిల మనకు
చొచ్చి వఱదలు నూళ్ళ ముంచుటకుఁ గాక
మబ్బు నీళ్ళ నాకర్షించు మహితమైన
తోటలడవుల కొట్టి వైతురెయదేల

ప్రోవుపెట్టిన ధనములెట్లో యొకట్లు
పోవునటు, ప్రోవుపడ్డ మబ్బుల జలాల
పుడమినిట్టు లాకర్షించు నడవిచెట్లు
లేమిఁ గొండలాకర్షించి ద్రిమ్మరించు

అంతటఁ గురియు సర్దుబాటైన జలము
లొక్కచోటనె పడఁగానె యొక్కమాటు
పోవుటకు నెటులును మార్గములును లేక
ఊళ్ళ పొలముల పాలయి కుళ్ళఁ గొట్టు

ధనముల కూర్చు విద్యలను తప్పక నేర్చును తిండికెంతొ బా
ధనుగను, మర్త్యుఁడట్టి శ్రమతాఁగొననక్కరలేదె, యెన్నొ చె
ట్లను సులభంబుగా, బెనిచి, లబ్ధిని పొందఁగవచ్చు, మూఁడొ నా
ల్గును నెలలందె పండ్లు పమకూడును, పండును కొల్లకొల్లలై

నరులీ సత్యమెఱుంగ కిందుకు శ్రమన్గావింపకే యుండుటన్
ధరఁ బండ్లన్ తగుమాత్రము దొరక వీదౌర్భాగ్యమున్రాభువిన్
పురిలోదీనిఁగరంబెదుర్కొనఁగ, నొప్పున్గాదె, యీ హేతుచేఁ
బరికింపన్ గతిలేక వేఱతినుటా పద్ధర్మమేయౌనుగా. 46

కోటివిద్యలు గూడను కూటికొఱకె
యనితలఁచి యట్టివిద్య నభ్యసింప
నమరు విద్యాలయములును యంత్రములును
తుడిచి పెట్టఁగ వచ్చును తూర్ణముగనె 47

ఋతువు ఋతువున నెప్పుడీ సృష్టియెల్ల
వర్షములఁగుర్సి క్రమ రీతిఁబండ్లనిచ్చు
ఏదిలోటిందు పండ్లు భుజింపు; చెట్టు
పైది మనిషికి క్రిందిది పశువులకును. 48

విద్యయన జ్ఞాన మిచ్చెడి విద్యయండ్రు
విద్య లయ మొనర్చెడి నేటివెట్టివిద్య
వట్టి వట్టి గుమస్తాల పుట్టఁజేయు
నదియెగాని జ్ఞానంబిడునదియెగాదు. 49

అనలీసృష్టిని నొక్కమానవుఁడె గాకాయీ సమస్తంబు జీ
వి సమూహంబులు పొట్టకై సుతులకై విద్యన్భువిన్ నేర్వవే
సినలౌ జ్ఞానము గల్గియుండియును సృష్టిన్ విశ్వసింపండుగా;
యసలింతెందుకు నిందుజీవికెపుడే నన్నంపులోటున్న దే. 50

ఇట్లువిమర్శచేసి యిదియింటను బైటను చేయనెంచుఁడా
ని ట్లొనరింప నింటిజను లింతనెమెత్తురె యొప్పుకొందురే
యెట్లును సంస్కరింపఁ దగు నింటను బైటను నంచునాతఁడి
క్కట్లవి సంభవించినను గాసిల కందుకె వేచియే కనున్. 51

ఇతరులఁగష్టపెట్టు బ్రతుకెందుకు వేళకు పాలో పండ్లో యే
దొ తినుచు నుండ వచ్చుఁగద యుండుట కేతరునీడొ చాలునం
చతఁడు విమర్శచేసి తెలియం జనులందుఁబ్రబోధ చేయఁగా
సతతమునెంచు రాజ్యమును చయ్యన వీడఁదలంచె నెంతయున్.

ఇ ది

నా లు గ వ యా శ్వా స ము

— అయిదవ యాశ్వాసము —

— వర్ధమానుని గృహత్యాగము —

వ. అంత వర్ధమానుని తల్లియుఁ దండ్రియునగు త్రిశలా సిద్ధార్థులు తమకుమారుఁడు గృహము నందుండి ప్రియదర్శన యను కుమార్తెనుగని సంతోషముతో నున్నవాఁడుగదా యని తలఁచి భగవానుఁడగు పార్శ్వ నాథుని నమ్మిన శ్రమణుల నుపాసించుచు శ్రావకులై కొంతకాలము వఱకు శ్రావకధర్మమును పాలించుచు ఏమాత్రము పాపచింత లేకుండఁ బ్రాయశ్చిత్తము చేసికొని దర్భాసనమునఁ గూర్చుండి భక్తప్రత్యాఖ్యన మను అనశనవ్రతము పూని శరీరమును విడిచిరి.

అనంతరము వర్ధమానుఁడు తనయన్న నందివర్ధనునికిని జ్యేష్ఠ సోదరి యగు సుదర్శనకును ప్రీతిగలుగునట్లు తన కుమార్తె ప్రియదర్శ నకు క్షత్రియ కుండనగరములో నున్న రాకుమారుఁడనగు జమాలి యను వానికి వివాహము చేసి తన ముప్పదవ * యేట మార్గశిర కృష్ణపక్షమున దశమినాడు ఉత్తర ఫల్గునిని చంద్రుడు సమీపించినపుడు తాను దీక్ష గ్రహింపనెంచి దానధర్మములాచరించి తన యాశయము అన్న కెరిగింప వినియాతఁడు.

జననీజనకుల మృతిచేఁ
గను వ్యథ మదినుండి యింకఁ గడవక మునుపే
తన తమ్ముని దీక్షను విని
మనసు నిలుపంగలేక బ్రాన్పడియనియెన్॥ 2

నాయన! మొన్ననె గదమన
నాయనయమ్మయు గతించినారలు నీవున్
బోయిన నేనెట్లు వ్యథను
నాయంతట నోర్వఁగలనా యింకఁజెపుమీ॥ 3

* వర్ధమానుఁడు 30 వ యేట దీక్ష గ్రహించెనని యున్నది. కనుక అత నికి 16 వ యేట వివాహమయ్యెననియు 13 లేక 14వ ఏట కుమార్తెకు వివాహ మయ్యెననియు అనుకొనవలయును.

కొంతకాలమింక నోపికపట్టు మంతలోనె
దీక్ష గొనఁదొందరేలకు దీక్ష కొఱకు
వినుమయింకఁ గొంతకాలము వేచియుండు
మనుచునందివర్ధనుఁడనయ్యగ్రజుఁడనియె 4

సరియే యట్లనెయుండుఁగాని యెపుడీ సంసారమున్ వీడి నే
నరుగన్వచ్చునొ, దీనికొక్క విధమౌ హద్దుంచుమన్నన్ సహో
దరుడట్లేయని రెండె యేండ్లయినఁజెంతన్ నిల్వమీయంచనన్
సరెయంచున్ వచియించియుండెనవధిన్ శాంతిన్ నిరీక్షించుచున్ 5

ప్రియు సంస్కార ముదాత్త మెద జీర్ణింపన్ స్థితప్రజ్ఞయై
న, యశోదాసతి సాధ్వివిభర్త్రృపథి విఘ్నంబేమి గావింపకే
మియు స్వానందము తృప్తిచూపి యెంతేధర్మ ప్రచారానకున్
ప్రియు నాత్మేశునిగూర్చి హర్షమున తా ప్రీయయ్యెన్ గాంచెన్ ధృతి 6

ధరణిలో నెందఱుందురు వరయశోద
వంటి ధర్మపత్నులు; ప్రియు భావమెఱిఁగి

కరము చేదోడువాదోడుగాఁగ గలిచి
శుభపథికిని బంపెదరు యశోదవోలె॥ 7

సరిగా నుత్తర ఫల్గునిన్ దశమిరోజా వర్ధమానుండు మం
దిరమున్ వీడి యశోదమెచ్చ, ధనమున్ దివ్యంపు వస్త్రంబులున్
ధరయున్ పాత్రులకిచ్చి యిల్లు విడియంతన్ గ్రామమున్ గ్రామమున్
చరియింపందగుచోట్లుగాఁగని చనెన్ శాంతాత్ముఁడై మౌనియై 8

ఎందునేగినఁగాని యేమి మాటాడక
మౌనము వహించి మసలసాగె
ఎటుచూచినంగాని యింతేని యాసక్తి
నే వస్తువులపై వహించఁబోఁడు
ఎవరేమి యడిగిన నెంతొ ధ్యానము తోడ
వినియుఁ బ్రత్యుత్తరంబును నిడండు
ఏ శబ్దమును విన్న నిసుమంతయావైపు
చెవియొగ్గియునుగాని చేరఁబోఁడు
మనసు మఱియున్నదో లేదా మనముఁ గనము
ఎంతసేపు మౌనంబె ధరియించియుండు
హృదయగంభీర గుహఁ బ్రవేశింపఁబోలు
సంజ్ఞచేయఁడు చైతన్య సహితుఁడయ్యు

ఏ ప్రాణికినిగాని యింత కష్టము పెట్ట
నెంచఁడే యర్ధాగ్నినెట్లు విడచె
కలిసియుండినవారిఁ గలువక యుండని
వాఁడు నిర్దయతసుత వీడెనెటుల
ఎపుడేని మనసు నొప్పింపక యుండునా
హింసాత్ముఁ డిలువీడి యిట్టులుండు
విజ్ఞానఖనియౌచు విద్యల బోధించు
మహితశక్తుఁడిటేల మౌనమూనె

దేశదేశాలఁ దిరిగి సందేశ మీడు
గొప్ప వాగ్ధాటి శక్తియుఁగూడ నుండి
యాతఁడెప్పుడున్ ధ్యానమునందయుండి
చేఁతగానివాఁడటు నోరు మూఁతవైచె 10

నోరు మూఁతవైచిన మహావీరునాతని
దరిని మూగిపోదురింక నచ్చెరువు పొంది
ప్రోగువడి చెప్పుకొనెదరు వాగుకొనిన
వర్ధమానుఁడు చూడఁడు వారివైపు 11

వర్ధమానుని సహన పరీక్ష

ఇట్లు పన్నెండేండ్లు మౌనము ధరించి యుండి ధ్యానిమై యొకచోట
నున్న సమయంబున 12

ఎపుడో యొక్కతఱిన్ తుపానుపడిగా నేడెంచి యాహామూగవా
ని పయిన్, ధ్యానమునందయున్నతఱి మండిన్ దుమ్ము గప్పంగజూ
చి ప్రజల్ పర్వులువారి వచ్చి యిసుకన్ శీఘ్రంబు పోఁద్రోచినే
త్ర పుటంబుల్ కడు నప్పగించికన నాతండుండె స్థాణుంబలెన్ 13

కదలఁడు మెదలఁడు చెవులను
పెదవుల ముక్కులను గండ్ల పెనదూరిన మ
ట్టి దులిపి తుడిచినను సతం
దదియే మొకౌమొద్దువలెనె యటఁబడి యుండెన్ 14

వ. ఒక్కింతసేపటికి — 15

జనములు ప్రోగులుపడి యుం
డనుగని మొగమున నేవిడంబములేకన్
తనయంతనె లేచి నడచి
చను ముక్కున ప్రేలువైచి జనములు చూడన్ 16

తిన్నాఁడా లేదా వాఁ
డన్నము, నీరములు త్రాగెనా లేద పరుం
డున్నాఁడా లేదా యివి
యన్నియుఁగావలె నెవరికి నా మూగియెడన్ 17

ఒంటినిండ మట్టియుండలు గట్టఁగ
దులువఁబోవ నతఁడు తొలఁగిపోవు
చుట్టు మొలకు బట్ట చుట్టఁబెట్టెనొ లేదొ
యనెడి ధ్యాస ప్రజలయందు లేదు 18

ఆతండు దిగంబరియో
శ్వేతాంబరియొ జనములు నీ విషయం
బీతతివలకును తేల్చ; రె
డైతేనేమి మనకంచు నందురు లోకుల్ 19

కొందఱు దిగంబరియనెద
రెందరొ శ్వేతాంబరుఁడనియెద రీ విషయం
బందఱిలో స్ఫుటముగఁ జె
ప్పందగియుండదు మరిమరి వాదించిననేన్ 20

అసలు నడతయె గనఁదగు నంతెకాని
బట్టలో నేమియున్నది తుట్టతుదకు
అతని గంభీర మాశయమందఱకును
గూఢమై తెలిసికొనఁదగి గొప్పదయ్యె 21

వికృతి గన్నట్టి మానవుండొకఁడె గాక
ధరణినెల్ల జీవులు దిగంబరముగాదె
నరుఁడు కూడ నాదిని దిగంబరుఁడె, భేద
మల్పము దిగంబరునికి శ్వేతాంబరునికి

దావరికముచే మోహము దాపురించె
దాచినకొలఁదిఁగనుటకై తహతహవడు
దాచుటకు నేమియున్నది ధనము మణుల
అందఱకుఁ దెల్పినది దాచునదియు నేది 23

అతనిమెయిఁ జూడవలసిన దంబరంబ
అందును దిగంబరము శ్వేతాంబరంబ
ఎందుకీయనవసరపు టిచ్చయనుచు
ప్రజలు పట్టించుకొనరంబరమును గూర్చి 24

ఒకరి మించిపోయి యొకరు ధనము దాచి
వైళ్ళ దొంగలను సృజనమొనర్తు)
ఒకరి మించిపోయి యొకరు దుస్తులు పైచి
అంతులేని మోహమౌర! గనిరి! 25

తీయని నీరు త్రాగుటకు తిన్నని గాజుదొ ఏదొ చాలదా
మాయలు వంచనల్ సలిపి మాటికి లంచముగుంజి పైడి వెం
డై యగు పాత్రలంజలములానినఁగాని దప్పితీరదే
యా యెడ నూలుబట్ట ధరియించినఁ జాలదె వట్టులేటికిన్ 26

జ్ఞానమదియె లేని జంతువులు నయమ్ము
ఒళ్ళు దాచుకొనని లేళ్ళు నయము
మాయమర్మలేని కోయప్రజ నయమ్ము
జ్ఞానులమని వీగు జనులె జడులు 27

చిన్నతనమునుండి చూచుచునున్నాము
పిన్న పెద్దయయ్యె విలువసున్న
ఏలకిట్టి వగికిమాలిన మోహంబు
బుఱ్ఱలోనఁ బుట్టు వెఱ్ఱిగాక 28

చిన్నప్పటి నుండియుఁ గను
చున్న శరీరంబయినను నూరకయేలా!
యున్నటులుండియు మోహం
బన్న, నిదాహార వికృతెయనియే తోఁచున్

బట్టమోహాన ని, ల్లింటివలన నింతి
ఇంతివలన సంసారంబు నిందువల్ల
ఆశ, యాశవల్లనె యన్నివచ్చె
బట్టతోనన్నియౌనని బట్ట వదలనేమొ

అంతకును బట్టయున్నది యేది లేద
అనుచు నిర్ణయించు ఘనులె లేరు
అతనిని దిగంబరునిగ శ్వేతాంబరునిగ
వేరు తలఁచిరో వారిరువిధములైరి

ఇటుల నవ్యక్తముగ నాతఁడెల్ల చోట్ల
తిరుగుచు మొదట మౌనపు దీక్షపూనె
మౌనముననె సిద్ధాంతముఁ బ్రకటపఱప
ఊరునూరు నరుగ వ్రతంబూనె నపుడు

తనకుందానుగ నేదియుందినఁ బ్రయత్నంబూని చేయండుగా
జనముల్ గైకొనఁ బెట్టుచోనెదొ తినున్స్వల్పంబ, స్నానంబు చే
సినఁ గేశంబులు ముండనంబొనరుపన్ జీవాళి హింసింప నౌ
నని యేకార్యము చేయఁడాతఁ డెపగున్ ధ్యానంబులోనే సదా

బ్రతియూరుంజరియించుచుండియుఁ గుమారాఖ్యంపు గ్రామంబునౌ
క్కతఱింజేరి యటన్ దరిఁగలవనిన్ గాఢంపు ధ్యానంబులో
స్వతనుధ్యాసయె లేక యుండనొక గోపాలుండు తోతెంచి తిం
డి తినంబోయెద, వచ్చుఁదాక పసులన్ వీక్షింపుమంచున్ జనెన్

మౌన కవిత

మరలవచ్చి [illegible]
నములు [illegible]
నుండి [illegible]
గోముల [illegible] 35

[illegible]
మీ యు [illegible]
* [illegible]
ధీయు [illegible] 36

ఇంత [illegible]
[illegible]
[illegible]
[illegible] 37

మౌన కవిత

మాటల గారడి యని యిది
బూటకమని తలంచి సత్యమును గనియుతఁడున్
బూటకపుఁ గవితల మడిగి
మాట చమత్కృతులమాని మౌనము పూని

స్త్రీ పురుషుల వ్యామోహపుఁ గృత్యములను
వారల యసత్య మసహజపు వర్తనముల
తెలుపు కైత గొప్పలఁ గీర్తింత్రు బుధులు
ఇటుల వ్యామోహమును పెంచువారేమి ఘనులె 39

---

* సిద్ధార్థుఁడను సెట్టియొక్క సాయముచే ఖాకుఁడను వైద్యుఁడు గొల్లవాఁడు కొట్టిన సీల తీసివేసినట్లు "భగవాన్ మహావీర అను పుస్తకములో శ్రీ చంద్రరాజ భండారి విశారద అను కవి వ్రాసెను.

సత్యము తెలిపెడి వాక్కులె
సత్యము సుందరము శివము జఱపు నటంచున్
నిత్యము మితముగ వాకొను,
గత్యంతరమదియు లేక కడకు వచించున్ 40

ఆరవ ఆశ్వాసము

వర్ధమానుడు-ఉపద్రవ సహనము-సంచారము-ప్రచారము

వ. ఇంకొకమారు వర్ధమానుఁడడవి వెంబడి పోవుచుండ "ఈ యడవిలో చండ కౌశికమను నొక ఘోర సర్పమున్నది యటు పోవల"దని యచ్చటి వసుల కాపరులు సంజ్ఞలుచేసి చేసి హెచ్చరించినను మూగివలె జడుడువలె బధిరుఁడు వలె వినక ఆ దారినె పోవు వర్ధమాన మహావీరుని నిర్వికారశాంత స్థితిని జూచి యా భయంకర సర్పము మెల్లఁగా శాంతముగఁ దన దారినె జాఱుకొనియెను. అది చూచి యచ్చటివారు ఆశ్చర్యము పొంది అతనికి జోహారులర్పించిరి.

ఇట్లు మహావీరుఁడనే కోప ద్రవములు గల సంఘటనలలో పరీక్షకు నిలఁబడి శ్రద్ధాబుద్ధులు గల విద్యార్థివలె నిష్ణాతుడైన పండితునివలె సర్వము దెలిసిన జ్ఞానివలె అన్నిటిని జయించి యుత్తీర్ణుడై గమ్యస్థితి పొందెనా యను నట్లు సంచరించుచుండెను.

మరొకసారి వర్షమనక యెండనక పోవుచు దారిలో నొక యాశ్రమము నకుఁ బోవ నచ్చటి యాశ్రమవాసులతని మౌన స్థితికి సంతసించి యాశ్రమ ములో నుండుటకయి ఒక పర్ణశాల నిర్మించియిచ్చిరి. 1

అతఁడానంద సీమల నరయుఁడేమి
కవితసార్థకమౌనటుల కనఁడె యతఁడు
గానమాధురి యెఱుఁగఁడె; లోనవెల్ల
నిండిపోవ సమాధిలోనుండు నెపుడు 2

నరుఁడొక్కఁడె [illegible] [illegible] [illegible] [illegible] ఠీవించున్ [illegible]
తరముచ్ పొడ [illegible], [illegible] [illegible] నూని యాం
తరమూసంచము [illegible] నాతి [illegible] [illegible] సందేశపున్
సురభుల్ చల్లను శాంతవంతము [illegible] రాయుంచబున్ 3

చిని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మందారము [illegible]
పెనుమల్లెల్ [illegible] [illegible] [illegible] పద్మముల్ కావి చ
ల్లని [illegible] [illegible] [illegible] గాలి యా సృష్టి యే
మిని [illegible] శాంతితో [illegible] నింపెన [illegible] సందేశముల్ 4

మునుపో [illegible] కందమూలము ఫలమ్ముల్ తించు నైజంబ [illegible]
దినపై క్రింద తమంతఁజద్ద సమిధల్ నిత్యంబు శిష్యాళి చే
తను నేరించుచు హోమముల్ జరిపించుంతన్ సృష్టి రప్పించుచున్
ఘన వృక్షంబుల [illegible]ంచునాశ్రమములన్ గన్గొంచు మెచ్చెన్ గడున్ 5

వ. అస్థి యా[illegible] శాంతిగా నుండి యతఁడు తృప్తితో నుండెను. 6
అంతనొకమారు

అతఁడా శాంత కుదీరమందు బిగులన్ ధ్యానంబుతో నుండి యు
న్నతమౌ భూమి కలందు నాత్మను విలీనంబై కరంబుండ, నొ
క్కతటిన్ గాననమందు పెక్కు వసులా కమ్మందనం బొంది సు
న్నితమౌ నా కులఁదంచుఁ బర్ణరహితన్ జేసెన్ గుటిన్ సర్వమున్ 7

ఎండలకెండి వానలొడలెల్లయు నానుచు నుండియెల్ల భూ
మండలమందుఁ దిమ్మరుచు మూనని వీరుఁడు వర్ధమానుఁడా
యెండకు వానకడ్డయిన యా కుటి యప్రియమయ్యె మౌని రా
ఙ్మండలి కోర్కె కాదనక మన్ననచేయు, జగంబె కాదనెన్ 8

దేవుని యస్తిత్వము

దేవుఁడున్నాఁడా? యన మౌనమే వహించ
[illegible]ండవచ్చునని చూఁ జెప్పెనో [illegible]
లేఁడా? యన మౌనమూనంగ, లేఁడని [illegible]
యేమో యని జనులనుకొనిరేమొ జగతి

అన్నిటికి మూలమాకాశమంత నిండ
గాలి వెలుగును చైతన్య లీలలుండ
లోనఁ బ్రాణము నిండి యీ లోకమందు
నఖిలము నడపు శక్తి లేదనునె యతఁడు 10

విముఖత దేనికిఁ జూపని
యమలమతియవుట మౌనవర్థాంగీకా
రముగఁ దలంచియు యతని మ
తమును ననేకాంతమనుట తగుననిరి బుధుల్ 11

పరమార్థంబెది యైనను
నిరతము లోకమున జరగు నిఖిల ప్రవృత్తుల్
సరిగా పరమార్థములటు
జరగును సిద్ధాంతమున కసత్తుగఁ దోచున్ 12

వ. అతఁడు మదిలో భావించి లోనలోన జ్ఞాన భూమికలు [illegible] నిత్య ప్రవర్తనలు చూచి లోకము నిత్యమైనను అనిత్యమైనను నిత్య వ్యవహారములు జరగుటకై అన్నిటికి సమానమగు సమన్వయ మార్గ[illegible]వలంబించి శమదమంబులు ధర్మంబు పాటించుట యు[illegible]. సిద్ధాంతములో అనిత్యమైనను ప్రస్తుతము నిత్యముగాఁ దోచును. తాత్కాలిక ప్రవృత్తిలో కర్మాదులలోఁ గూడిన ప్రవృత్తులు అనేకాంతముగ నుండుట వీక్షించి అనేకాంత తత్త్వమునే (అనేకాంత తత్త్వము=ఒకటే యని నిశ్చయింపక పోవుట) తన యాచరణ ద్వారా బోధించెను. అవి నిత్యముగాను అనిత్యముగాను తోచును. 13

1 కనుకన్ వస్తువులుండవచ్చు 2 మఱి లేకన్‌పోవగావచ్చు 3 నుం
డును లేవున్ 4 సరె యెట్లొ యున్నవి 5 యవుండుంగాని యిట్లుండునం
చనలే 6 మెట్లును చెప్పరానివియౌ 7 లేదా యవ్వి చెప్పంగా రా
వనయంబెల్లపుడీ పదార్థముల వార్తల్ సప్తభంగుల్ కదా 14

వ్యవహారంబున సత్యమైన యవి సిద్ధాంతంబునం దెల్లవ
య్యవ సత్యంబుగఁ దోచుఁగాని వ్యవహారాదుల్ సమస్తంబును
న్నవి పోలెన్‌వచియింతురున్న యటులన్ వారెవ్వ దెంచన్‌గరం
బవిపోవన్ గనుచుంద్రు సర్వమును నెందైన స్థిరంబై తగున్ 15

కనుక స్థిరముగనేదుండుఁగనుకఁ జెప్ప
నెట్లు వీలగుఁ గావున నెప్పుడొక్క
రీతిగా నుండవుండక, రీతులెల్ల
మార్పుచెందుచు నుండు ముమార్లుగనిక 16

ఇటులెన్నెన్నొ పరీక్షలం జలిపి యెంతే మౌనముంబూనియే
యటులిట్లుల్ తిరుగాడు ప్రాఢియగు నాయాజ్ఞాని తానెవ్వఁడో
యెటులే తెంచెనొ యేది చేయవలెనో యాయన్ని భావించి య
ప్పటికిన్ దెల్పఁగఁ బూనుకోవలయు నన్యాయంబు సూచించెడిన్ 17

కొన్ని సత్యమైనటులుండు కొన్ని నిత్య
మైనవి గఁదోఁచమింగొన్ని మార్పుచెందు
చుండుఁ జాలరీతులుగఁ దోచుచుండుఁ గొన్ని
యిట్లె యుండునంచును వచియింపలేము 18

60 సర్వమతముల సిద్ధాంతము.

వ. కాని యేది ఎట్లుండినను ధర్మంబు మాత్రమన్ని పరిస్థితులలోఁ దప్పనిది. అందు నిత్యమైనను అనిత్యమైనను ధర్మము అన్ని సమయములందు శిరోధార్యమై యుండు.

అరిగి యద్వైత సిద్ధాంత మవని బోధ
సలుపు నాచార్యులును మేము నిలుచు దాక
తినరె త్రాగరె యనిత్యమనుచుఁ గూడ
కర్మల ననేకముగఁ జేయఁగనమె యెపుడు 19

రాముఁడు కృష్ణుడున్ శివుఁడు బ్రహ్మయు లోనగు నెల్ల వార లెం
తో మరి గొప్పవారగుట నుత్తమ శీలము శక్తి గల్గుటన్
భూమిని వారు దేవులుగఁ బొందిరి ఖ్యాతిని, వారు చెప్పినా
యా మహితాశయంబులె మహా స్మృతులయ్యెఁ బ్రమాణమయ్యెఁగా 20

అటులె తీర్థంకరుల దేవులనఁగవచ్చు
కృష్ణుఁడు వచించు గీతను శ్రేష్ఠకృతిగ
అనుకొనినయట్లు తీర్థంకరాదు లెపుడు
మనకు నడచి చెప్పినవి ప్రమాణ మగును 21

ఇటులు వర్ధమానుఁడూరు లెల్లఁ దిరిగి
ప్రజకుఁదన యాచరణ ద్వారఁబరమధర్మ
మెంతగానొ బోధించి యహింసగాని
తలచు పశు యజ్ఞములకెంతొ తల్లడిల్లి 22

ధ్వరమన్నన్ బహుహింస దాని నొనరింపన్ మానుటే గాదెయు
ధ్వరమన్నన్ మరి వీరు యజ్ఞములలోఁదా మేలకున్ హింస గూ
ర్తురొ యాహింస యహింసయే ననెడి పల్కుల్ న్యాయమెట్లౌ భువిన్
మరి యేప్రాణికి హింస గూర్పని కృతుల్ మాన్యంబులౌ నంచనున్- 23

ఆహారము శిష్యులకు ఉపదేశము

వ. యదన్నః పురుష స్తదన్నాస్తస్య దేవతాః (రామాయణ) పురుషుఁడెట్టి యాహారము తినునో వారి దేవతలును అట్టి యాహారము తిందురు." అను సూక్తి ప్రకారము- పూర్వము మాంసాహారు లయినవారు చేయు యజ్ఞములు ఇప్పుడు పనికిరావని చెప్పిరి.

"అశ్వాలంభం గవాలంభం సంన్యాసం పలపైతృకమ్
దేవరాచ్చ సుతోత్పత్తిః కలౌపంచ వివర్జయేత్

అశ్వాలంభ మనఁగా పశువులను గోవులను చంపుట (ఆలంభమనఁగా పొందుటయే గాని చంపుట గాదనియు నందురు.) సంన్యాసము, మాంసమును శ్రాద్ధములందు పెట్టుట, భర్త మృతి చెందగా భావగారి వల్ల సుతులఁ గనుట అన్నవి కలియుగమున వర్జ్యములు. అను స్మృతికారుల మాటలలోని భావము గ్రహించి అహింసయె అన్ని మొదల అన్నిపరిస్థితులలోను తిరుగులేని సత్యమని పాలు పండ్లె సరియగు నాహారమని గింజలను గూడఁ దినుట హింసయే యగునని సాత్త్వికమైనవియు పాలు పండ్లు గొనుచు అట్టి ఆహారమె తీర్థంకరులకును పెట్టుట యుక్తమని బోధించుచు ఉపవాస వ్రతము లాచరించుచు కాశి, గయ, నాలంద, తక్షశిల సురభిపురము రాజగృహము మొదలగు చోట్ల సంచారము చేయుచు కోసల పంచాల కళింగ కురు జాంగల కాంభోజ సింధు గాంధారాది దేశములలో ప్రచారము చేసెను.
*మహాసేనమను నుద్యానములో నుండి ఇంద్రభూతికి, అగ్నిభూతికి, వాయుభూతికి, పదునొకండు గురుబ్రాహ్మణులకు ఉపదేశము చేయఁగా నాయుపదేశముచే వారు ప్రభావితులై అతనికి శిష్యులైరి. వీరిని గణధరులందురు. 25

— వర్ణవ్యవస్థ —

మహావీరుఁడు చాతుర్వర్ణ్య వ్యవస్థను అంగీకరింపలేదు. శుచియగు నెచ్చటనైన నే వర్ణము వారింటనైన భుజించుచుండును. పుట్టుకచే మానవుఁడు శూద్రుడు. కర్మచేత జ్ఞానియగు. అసలు పుట్టుకచేత వారి తల్లిదండ్రుల సంస్కారములబట్టి సుతులు సత్యప్రవర్తకులగుట సహజము కాని అదే సరికాదు. పుట్టుకచేత ఆయా వర్ణముల వారవుదురనుటలో అపవాద సూత్రములు గలవు. గాధి సుతుఁడు విశ్వామిత్రుడు మొదలగువారు ఇందుకు నిదర్శనము.

*ఇది బీహారులోఁ గలదు. గుణరాసే అనుదానికి 13 మైళ్ళ దూరములో గలదు. మహావీరునికి 920 మంది శ్రమణులు, 15000 మంది శ్రామికులు, 3 800 మంది శిష్యులున్నారని జైన గ్రంథములు చెప్పుచున్నవి.

పుట్టుకచేత వర్ణములు పుట్టెనటన్న వచస్సు లీభువిం
బుట్టెను మాటమట్టు, కీఁక పుట్టెను నిందపవాద సూత్రముల్
పుట్టుక చేత శూద్రుడయి పుట్టు; ద్విజుండిట కర్మచేతనే
పుట్టును, గావ గాధిసుత ముఖ్యులు బ్రాహ్మణులైరి కర్మచే

ఏలకునిట్టి వాదము పరీక్ష నిలంబడి సత్యకామజా
బాలుడు సత్యమాడుటనె బ్రాహ్మణుఁడైతి వటంచు గౌతముం
డాలన పాలనన్ జలిపి యంతనె గైకొనె సత్యకామజా
బాలుని, నీయదెల్లరకు స్పష్టముగాఁ గనిపట్టు సత్యమే.

ప్రతియింటన్ దమ దల్లిదండ్రులెటులన్ వర్తింత్రదే వారియా
గుతులున్ జేయుట జన్మచే వ్యవహరించున్, లోక మీ వర్ణమా
కతనన్ వచ్చినవాడు కెట్లయిననే కాలంబు నందైన సు
స్థిత సౌశీల్యము సద్గుణాలవలనన్ జేయందగున్ మన్ననల్

బ్రహ్మమెఱుంగకే పరమపావన ధర్మము నాచరింపకే
జిహ్మత సంచరింతురు సుశీలతలేదు, ధనంబుకై కడున్
బ్రాహ్మణులిందు దాస్యము నొనర్తురు నైనను మత్స్య మాంసముల్
బ్రాహ్మణులేరా కాని తినరందఱు జాతి పరంబుగా భువిన్

జన్మ ఛండాలు కంటెను జగతిలోన
నెపుడు కర్మ ఛండాలుడే హీనుఁడండ్రు
కానఁ బ్రజలెల్ల తమతమ కర్మములను
గుణములును శుద్ధముగ నుంచ ఘనతగల్గు

అనెడి యీ భావములు మౌనముతోనె యుండు వర్ధమాన మహావీరుని యః
రణ ద్వారా ఊహించిరి.

ఇటులేబోధను చేయకుండఁగనె వర్తింపంగ నీ లోకముల్
ఎటో ఏదోయని యెంచితన్మతము నిర్దేయంచు వాక్రుచ్చి యెం
చుట నా బోధను జైనబోధగ జనుల్ సూచించి యాపేరనే
యిటులిట్లంచు వచించినారు తమకేదిష్టంబొ యాపేరనే

ఘన సంసార గ్రంథుల
ననవరతము త్రెంపివైచి యానందముతో
మునుఁగుచు నుంటను వారిని
జనములు నిర్గ్రంథులంద్రు జగతీతలిలో 34

ఇంద్రియమ్ముల జయించి హింస మరియు
మోహములను విడచి ధర్మబుద్ధి గలిగి
ఎన్నటికి శాంతిగొనినట్టి యితని పథిని
నడచు జనములు భువి జిననాములైరి 35

శిష్యుల దీక్ష వర్ధమానుని నిర్వాణము -

అంత ఉదాయి. మేఘకుమారుఁడు శాలి భద్రుఁడు మేతారాజు హరి కేశి మొదలగువారు శిష్యులై దీక్ష గ్రహించిరి.

*ఇట్లు ముప్పది సంవత్సరములు తన మౌనము ద్వారా అప్పుడపుడు సూచించిన యుపదేశములద్వారా 72 ఏండ్లవరకు జ్ఞానప్రదానముచేయుచు ముఖ్య శిష్యుఁడైన ధర్మాచార్యునికి ధర్మాధికారమిచ్చి రాజగృహము దగ్గర పావాపురి అనుచోట కార్తిక అమావాస్యనాడు మహావీరుఁడు అనిత్యమైన శరీరమును త్యజించి నిర్వాణ పదము పొందెను. 36

సత్యాహింసల ఆచరణ

సత్యమహింస సత్కృతియు సర్వమతంబుల కెల్లమూలమై
నిత్యమునుండ నేలకుఁబనింగొని మర్త్యుఁడు వాదులాడు; దు
ష్కృత్యము చేయఁబూనుకొను; సృష్టి, స్వభావము దేవుడన్నచో
నిత్యమె అస్తి నాస్తియట స్వల్పము భేదము పేర్లె వేఱగున్ 37

---

*వర్ధమానుడు వర్షాకాలములలో 11 సార్లు చాతుర్మాస్య వ్రతములు పూనెను. 12 ఏండ్లు 6 మాసములు 15 దినములు తపశ్చర్యతో 349 రోజులు మాత్రమె భుజించెనని జైనగ్రంథములు చెప్పుచున్నవి.

సరె అద్వైతమొ ద్వైతమో మరి విశిష్టాద్వైతమో లేక యే
పరమాస్తిత్వమొ నాస్తికంబొ క్షణికత్వంబో యనైకాంతమో
స్థిరమో యస్థిరమో జగంబున నెద్దైతేనేమి యన్నింటికిన్
పరమౌ సత్యమహింస, ధర్మము దయాభావంబు మూలంబులౌ

కనుకన్ నామములేవియైనను నగుంగాతన్ మరిపేర్లతో
తనదే గొప్పని యట్టులిట్లులని తగాదామాని సౌమ్యంబుతో
కని యన్నింటికి మూలమైన నడతన్ గారుణ్యమున్ ధర్మమున్
ఘన సత్యంబు నహింసచూపుటొకటే ముఖ్యం బెటుల్ చూచినన్

ఇఁక సిదాంతమెద్దైన నాచరణయే యా యన్నిటన్ మూలమా
స్తికమో నాస్తికమో యటంచు నిది వివాదింపం బనేలేద యె
ల్లకు సౌమ్యంబు సమన్వయంబునగు మార్గంబూని ధర్మంబునన్
సకలంబున్ గని ప్రేమ నొండొరు శుభేచ్ఛన్ నిల్చుటర్థంబగున్

ఇదె యన్నింటికి రాజమార్గమని తామెల్లప్పుడున్ సఖ్యమున్
మదిలోఁబూని వివాద వాదములతో మంచిన్ విడంబోకయు
య్యది యన్నింటికి మధ్యమార్గమె యిదే యాధార సత్యంబయోఁ
గద యంచున్ గని శాంతి సౌఖ్యశుభముల్ గాంచంగ యోగ్యంబగున్

సిద్ధాంతము ప్రకారమెవఁడు
శుద్ధముగ నడవలేఁడ శోధింపఁగనా
సిద్ధాంతము చెప్పుటకే
సిద్ధముగా నాచరణను చేయఁగలేడే

మత విద్వేషముమాని మూలమగు ధర్మంబున్ మదింబూని సు
స్థితులై సత్యము మానవత్వపుఁ బునాదిన్బూని ధర్మంపు జీ
వితమున్ వెళ్ళబుచ్చు టొక్కటియ యత్యంబు ధర్మంబు జీ
విత సత్యంబని గాంచి మానవతకే విచ్ఛిత్తి గానీకుఁడీ

వర్ధమానుడు

ఎందఱో మహానుభావులె చెప్పిరిని
వృద్ధి దేశకాలాలకు మూలమైన
సత్యమును బోధచేసి రాసత్యపథముఁ 44
బట్టి శాంతినానందమున్ ప్రజలు గనుత

ఏ మతమువారో యే భాష నాపంగువారో
ఎవరో యొకరెందొ వృద్ధి బోధింతురి మనులు
దేశకాలాలఁబట్టి బోధించువారి పదవి 45
నడచి శాంతి నానంద పదవిఁ గనుఁడు

ఇది

చర్ల గణపతిశాస్త్రిచే రచింపబడిన

వర్ధమాన మహావీర చరిత్రయందు

ఆరవ యాఖ్యానము

పర్వము

సంపూర్ణము

—×—